కరీంనగర్ వార్త



బుధవారం 9, నవంబర్ 2022 | 16 పేజీలు

## వీడిన చంద్ర గ్రహణం..
# తెరుచుకున్న రాజన్న ఆలయం



**వేములవాడ, ప్రభాతవార్త :** చంద్ర గ్రహణం వీడడంతో వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయం తెరుచుకుంది. మంగళవారం చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకొని రాజన్న ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలు మూసివేశారు. గ్రహణం వీడిన అనంతరం అర్చకులు ఆలయాన్ని శుద్ధిచేసి సంప్రోక్షణ చేసిన అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు.



## పేరుకే విలీనం..
# ప్రగతికి దూరం

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పురపాలక సంఘంలో విలీన గ్రామాల అభివృద్ధి నత్తనడకన సాగుతోంది. విలీనం అయితే ప్రజల కనీస సౌకర్యాలు సమకూరుతాయని ఆశించారు. సంవత్సరాలు గడుస్తున్నా ఎలాంటి అభివృద్ధి పురోగతికి నోచుకోక వారి ఆశలు నీరుగారి పోతున్నాయి. పెద్దూరు ప్రాంతంలో అంతర్గత మురుగు నీటి కాలువలు పూర్తి స్థాయిలో నిర్మించకపోవడంతో మురుగు రోడ్లపైకి చేరి దుర్గంధం వెదజల్లుతుంది. నూతనంగా మురుగు నీటి కాలువలు నిర్మించిన బడ్జెట్ లేదని కారణంతో మధ్యలోనే వదిలేశారు.



2 లో..




16 లో..

## సెస్ డైరెక్టర్ బరిలో
# ఆశావాహులు

- పల్లెల్లో మద్దతు కూడగట్టుకుంటున్న అభ్యర్థులు
- కుల సంఘాలతో సమావేశాలు
- ప్రజా ప్రతినిధుల మద్దతుకు సన్నహాలు
- గుట్టు చప్పుడు కాకుండా ప్రచారం

**కోనరావుపేట,ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలు రావడంతో మరో ఎన్నికకు మండల ప్రజాప్రతినిధులు సమయాత్తం అవుతున్నారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు తాము మద్దతు ప్రకటించే అభ్యర్థిని గెలిపుంచుకునేందుకు సన్నాహలు మొదలు పెట్టారు. జిల్లా కేంద్రంలో సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) పాలక వర్గం ఎన్నికలకు రాష్ట్ర సహకారం సంఘం షెడ్యూల్డ్ విడుదల చేసింది. సెస్ ఎన్నికలకు ఏడు ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించకపోవడంతో, తిరిగి డిసెంబర్ 24న ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహలు చేపట్టిన సహకారం సంఘం, ఎన్నికల బరిలో దిగేందుకు ఆశావాహులు ఇప్పటి నుంచే పల్లెల్లో ప్రచారం ప్రారంభించారు.

## గన్ మిస్‌ఫైర్ అయ్యి తీవ్ర గాయాలపాలైన
# సెంట్రీ డ్యూటీ కానిస్టేబుల్



**ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**

**ఆసిఫాబాద్ ప్రభాతవార్త:** కొమురంభీం జిల్లా కౌటాల పోలీస్ స్టేషన్‌లో సెంట్రీ డ్యూటీలో ఉన్న రజనీ కుమార్ గన్ మస్ ఫైర్ కావడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రజనీకుమార్ మృతి చెందినట్టుగా పోలీసులు ప్రకటించారు.

2లో...

## కొత్తగూడెంలో రేపు టిబిజికెఎస్
# వర్కింగ్ కమిటీ సమావేశం

- ఎఐటియుసి - సిఐటియు పొత్తులపై చర్చలు
- కీలకమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం

2 లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్పొరేట్ ఏరియా కొత్తగూడెంలో ఈ నెల 10వ తేదీ శుక్రవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) వర్కింగ్ కమిటీ సమావేశం జరుగనుంది. కొత్తగూడెం బస్ స్టాండ్ సమీపంలోని (కెసిఓఎ) కొత్తగూడెం క్లబ్‌లో ఉదయం 10గంటలకు ఈ సమావేశం జరుగుతుంది. యూనియన్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, కేంద్ర వర్కింగ్ కమిటీ సభ్యులు దాదాపు వంద మంది ముఖ్య కార్యకర్తలచే ఈ కమిటీ ఉంటుంది. అలాగే ఈ కమిటీలో సింగరేణి విస్తరించి ఉన్న పదకొండు డివిజన్ల నుంచి ఇందులో సభ్యులు ఉంటారు. ఈ సమావేశం ముఖ్యమైన అంశాలను చర్చిస్తుంది. ప్రస్తుతం సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల గురించి మాట్లాడే అవకాశాలు ఉన్నాయి.



# పేరుకే విలీనం... ప్రగతికి దూరం

మొదటి పేజీ తరువాయి...

పెద్దూరు, ఇప్పలపల్లె రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. విలీన గ్రామాల ప్రజలు చెత్తను రోడ్లపై వేయాల్సి వస్తుంది. దీంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. వార్డులో సిబ్బంది కొరత విపరీతంగా ఉంది. పెద్దూరు నుండి ఇప్పలపల్లి వరకు మురికి కాలువలు సరిగా లేవు. ఈ వార్డులో బాబానగర్, ఇప్పలపల్లె, పెద్దూరు సగం ఊరు, పెద్ద బోనాల 20 ఇండ్లు కలిపి 8 వార్డుగా చేశారు. పెద్దూరు గ్రామాన్ని విలీనం 2018లో చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. వెంటనే పెద్దూరు, సర్దాపూర్ గ్రామ ప్రజలు హైకోర్టును ఆశ్రయించారు. 2019 మార్చిలో కోర్టులో ప్రభుత్వానికి అనుకూలంగా విలీనం చేయాలని ఉత్తుర్వులు జారీ చేసింది. ఇప్పటికీ గ్రామ కమిటీ వేసుకుని తీర్మాణం చేశారు. విలీనం నుండి మా గ్రామాన్ని విముక్తి చేయాలని వినతులు ప్రభుత్వానికి అందిస్తూనే ఉన్నారు. ఈ వార్డులో 2500 మంది వరకు ప్రజలు ఉంటారు. ఓటర్లు 1794 ఉంటారు. 700 గృహాలు ఉన్నాయి. ఇక్కడి ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పురపాలక సంఘం నిర్లక్ష్యం చేస్తుందని ప్రజలు అంటున్నారు. విలీనం కాకముందు నల్లా బిల్లు రూ.50 అయితే కట్టేవారము ఇప్పుడు రూ.100 కడుతున్నామని ప్రజలు అన్నారు. విలీనమైనాక గృహ పన్నులు పెరిగాయన్నారు. విలీనం తర్వాత పురపాలక సంఘానికి మరింత ఆదాయం పెరిగింది. కనీసం వసతులు కల్పించడంలో విఫలమైందని వార్డు ప్రజలు వాపోతున్నారు.



**కనీస సౌకర్యాలు లేవు..:** ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి సలేంద్రి శ్రీనివాస్ ఇప్పలపల్లె. రూ.50 వేల రూపాయలు ఖర్చు పెట్టుకొని ఇంటిముందు మోరీపైన స్లాబ్ వేసుకొని నిర్మించుకున్నారు. వీధి లైట్లు కూడా రావడం లేదు. మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. విలీనం గ్రామమైనప్పటి నుండి మున్సిపల్‌కు అధికంగా పన్నులు చెల్లిస్తున్నాం. కానీ ప్రజాప్రతినిధులు, అధికారులు కానీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



# కొత్తగూడెంలో రేపు టిబిజికెఎస్ వర్కింగ్ కమిటీ సమావేశం

మొదటి పేజీ తరువాయి...

సంఘం ఎన్నికలతోపాటు ఈ సారి జరుగబోయే ఎన్నికలలో వామపక్ష పార్టీలకు చెందిన ఎఐటియుసి-సిఐటియు సంఘాలతో పొత్తు పెట్టుకొని ఎన్నికలకు పోయే అవకాశాలపై చర్చిస్తారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల దరిమిలా సింగరేణి సంస్థలో జరుగబోయే ఎన్నికలలో వామపక్ష పార్టీలు కార్మిక సంఘాలతో పొత్తు తప్పనిసరిగా ఉండే అవకాశాలు గమనించి ఈ సమావేశంలో చర్చలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సింగరేణి వ్యాప్తంగా ఉన్న టిబిజికెఎస్ ముఖ్య వంద మంది, ముఖ్యమైన కార్యకర్తలచే జరిగే ఈ సమావేశంలో పొత్తు పెట్టుకోవాల్సి వస్తే ఏఏ సంఘానికి ఎన్ని డివిజన్‌లు వారు కావాలంటున్నారు, టిబిజికెఎస్ ఏఏ యూనియన్‌కు ఎన్ని డివిజన్లు ఇవ్వగలుగుతుందని ప్రధానంగా చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి ముఖ్యమైన అంశాలు చర్చించి సూచనప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే ఈ సమావేశంలో ఎన్నికలలో పొత్తులతోపాటు ఏ సంఘానికి ఎన్ని డివిజన్లు కేటాయించాలన్న విషయంపై అందరి అభిప్రాయాలను సేకరించి యూనియన్ ఒక ఉమ్మడి అభిప్రాయానికి వచ్చే అవకాశాలు బలంగా ఉన్నట్లు తెలుస్తోంది.




# పాఠశాల ఫర్నిచర్ ఎస్ఎంసీ చైర్మన్ ఇంట్లో ప్రత్యక్షం

## ఇదేంటి అంటున్న సర్పంచ్, గ్రామస్తులు

**నల్లబెల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త**

మన బడి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు కొత్త భవనాల ఏర్పాటు అనేక సౌకర్యాలు కల్పించే పనులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మండలంలోని గుండ్లపహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాల ఇటీవల మన బడి కార్యక్రమంలో ఎంపికై నూతన భవన ఏర్పాటుకు పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాల ప్రాంగణంలో ఉన్న టేకు చెట్టును తొలగించిన ఎస్ఎంసీ చైర్మన్ సుధాకర్ టేకు దుంగలతో పాటు పాఠశాలలోని కూల్చిన భవనాలకు సంబంధించిన కిటికీలు, దర్వాజలకు సంబంధించిన ఫర్చిచర్‌ను తనకు ఇంటికి తరలించుకున్నట్లు స్థానిక సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు ఇదేం పని అని ఆరోపిస్తున్నారు. పాఠశాలలోని ఒక గదిలో సంబంధిత సామాగ్రిని భద్రపరచాలే తప్పా బయటకు ఎలా పంపిస్తారని వారు సంబంధిత అధికారులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయునికి సూటి ప్రశ్న వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు సంబందించిన టేకు దుంగలు, కిటికీలు, దర్వాజలు తలుపులను వెంటనే పాఠశాలలోని ఒక గదిలో భద్రపరచాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమం చేపడుతామని వారు పేర్కొన్నారు.



**భద్రత కోసమే ఇలా చేశాం: ప్రధానోపాధ్యాయుడు మోర్యా...**

ఇటీవల మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎంపికైన గుండ్లపహాడ్ ప్రాథమిక పాఠశాలలోని భవనాలు శిథిలావస్థకు చేరుకోవడం ఆ భవనం స్థానంలో నూతన భవనం మంజూరి కాగా పాత భవనాలు తొలగించిన సమయంలో వాటికి సంబందించిన ఫర్నిచర్, నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు అడ్డుగా ఉన్న టేకు చెట్టును తొలగించి ఆ టేకు దుంగలను, ఫర్నిచర్‌ను పాఠశాల ప్రాంగణంలో భద్రత ఉండకపోవడం చేతనే స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సుధాకర్ ఇంట్లో భద్రపరిచామే తప్పా ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని ప్రధానోపాధ్యాయులు మోర్యా పేర్కొన్నారు.

**అభివృద్ధి పనులకు అడ్డంకులే**
**స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సుధాకర్**

ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్న తరుణంలో మండలంలోని గుండ్లపహాడ్ పాఠశాల ఎంపిక కావడం సంతోషకరమైనప్పటికి పాఠశాలలోని అభివృద్ధి పనులను చేపడుతున్న నాటి నుండి నేటి వరకు కొంత మంది కావాలనే ఇలాంటి అడ్డంకులు పెడుతూ నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఇందులో భాగంగానే ఇటీవల పాఠశాల పునర్‌నిర్మాణంలో పక్కకు పెట్టిన పాత ఫర్నిచర్, టేకు దుంగలను పాఠశాల ప్రాంగణంలో ఉంటే రక్షణ కరువు అవుతుందని ముందు చూపుతో తనే బాధ్యత వహించి తన ఇంట్లో భద్రత పరుచుకున్నాని భవనం పూర్తయిన అనంతరం ఈ ఫర్నిచర్‌ను, టేకు దుంగలను ఒక గదిలో భద్రపరుస్తామని స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సుధాకర్ పేర్కొన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులు చేస్తున్నప్పటికి తనపై కొందరు కావాలనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సుధాకర్ ప్రభాతవార్తతో పేర్కొన్నారు.

## గన్ మిస్‌ఫైర్ అయ్యి తీవ్ర గాయాలపాలైన

# సెంట్రీ డ్యూటీ కానిస్టేబుల్

మొదటి పేజీ తరువాయి...



2020 బ్యాచ్‌కు చెందిన రజనీకుమార్ కౌటాల పోలీస్ స్టేషన్‌లో సెంట్రీగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గన్ మిస్ ఫైర్ కావడానికి గల కారణాలపై పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఈ తరహా ప్రమాదాలు జరిగాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో గన్ మిస్ ఫైర్ అయి హెడ్ కానిస్టేబుల్ సంతోష్ మృతి చెందిన విషయం మరువకే ముందే ఈ సంఘటన జరగడం విచారకరం. నైట్ డ్యూటీలో ఉన్న ఆయన ఆయుధాలను పరిశీలిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన ఈ ఏడాది ఫిబ్రవరి 12న జరిగింది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి సబ్ జైలులో గన్ మిస్ ఫైర్ అయ్యి ఏఆర్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ మృతి చెందాడు. విధులు ముగించుకొని మరో కానిస్టేబుల్‌కు బాధ్యత అప్పగిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన 2021 మే 8వ తేదీన చోటు చేసుకుంది. కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యానీ పోలీస్ స్టేషన్‌లో తుపాకీని శుభ్రం చేస్తున్న సమయంలో గన్ మిస్ ఫైర్ అయింది. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందాడు. 2020 ఫిబ్రవరి 22న ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2021 ఏప్రిల్ 12న గన్ మిస్ ఫైర్‌తో వివాహిత మృతి చెందింది. ఏపీలో ఏఎస్పీ స్థాయి అధికారి అనంతపురం పర్యటనకు వెళ్తూ తన తుపాకీని హోంగార్డు వద్ద భద్రపరిచాడు. తుపాకీని ఇంట్లో దాచిపెట్టాడు. హోంగార్డు ఈ తుపాకీని భార్యకు చూపిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని అతని భార్య మృతి చెందింది.

# సర్వాంగా సుందరంగా వల్మీడి రామాలయం

**రూ.6 కోట్లతో వల్మీడి దేవాలయానికి కొత్త శోభ**

**ఆధ్యాత్మిక కారిడార్‌గా వల్మీడి, పాలకుర్తి, బమ్మెర**

**వల్మీడి దేవాలయ అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి**

**పాలకుర్తి- జనాగమ జిల్లా**

సర్వాంగ సుందరంగా పాలకుర్తి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నాను రూ.38.50 కోట్లతో వల్మీడి, పాలకుర్తి, బమ్మెర ఆధ్యాత్మిక కారిడార్ నిర్మాణపు పనులు వేగవంగా పూర్తికావస్తున్నాయి. అందులో వలీ మ్డి రామాలయ అభివృద్ధికి రూ. ఆరు కోట్ల ఖర్చు చేస్తునాం. మరిన్ని నిధులు తేవడానికి సిద్దంగా ఉన్నాను. పాలకుర్తి నుంచి అన్ని ప్రాంతాలకు డబుల్ రోడ్లు వేస్తునాన్నరు. వల్మీడి, పాలకుర్తి, బమ్మెర దేవాలయాల్లో అన్ని హంగులతో కాటేజిలు, కళ్యాణ మండపాలు మెట్లదారులు నిర్మించబోతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాల శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వల్మీడి దేవాలయాన్ని మంత్రి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబందిత అధికారులు, కాంట్రాక్టర్లకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వల్మిడి పాలకుర్తి, బమ్మెర దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసిఆర్ ఎనలేని సహకారం అందిస్తున్నారన్నారు. సీఎం కేసిఆర్ స్వయంగా సందర్శించి ఈ ప్రాంతంపై మమకారంతో అభివృద్ధికి నడూం భిగించారు. పాలకుర్తి దేవాలయానికి రూ.16.50కోట్లు, వల్మీడికి రూ. ఆరుకోట్లు, బమ్మెరకు 16 కోట్లు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నట్లు మంత్రి చెప్పారు. వల్మిడి, పాలకుర్తి, బమ్మెర దేవాలయాల్లో అన్ని హంగులతో కాటేజీలు, కళ్యాణ మండపాలు, మెట్లదారులు, గాలిగోపురాలు, మంచినీటి వసతి, స్నాన గట్టాలు, క్యూలైనట్ల ఏర్పాట్లు వంటి సకల సదుపాయాలను కల్పిస్తున్నట్లు మంత్రి వివరించారు.



## మృతురాలి కుటుంబ సభ్యులను
# పరామర్శించిన ఎమ్మెల్సీ

జగిత్యాల రూరల్,(ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం పొలాసలో బాలింత రమ్య మృతి చెందగా వారి మృతురాలి కుటుంబ సభ్యులను ఇంటివద్ద పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. రమ్య మృతికి కారణాలపై ఆరా తీశారు. రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన బాలింత కొండ్ర రమ్య మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను, భర్త మనోజ్‌ను ఓదార్చారు. రమ్య మృతికి ఆసుపత్రి వర్గాల నిర్లక్ష్యమే కారణమని మృతురాలి బంధువులు ఆరోపించారు. మృతురాలికి ఏడాదిన్నర కూతురు 6 రోజుల బాబు ఉన్నారు. జీవన్‌రెడ్డి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజాంగి నందయ్య, రాధాకిషన్, లైసెట్టి విజయ్, దర్నేని సురేష్ ఉన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు ఆత్మహత్య

జమ్మికుంట రూరల్, (ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని గోపాల పూర్ గ్రామానికి చెందిన పరకాల సరోజన (57) అనే వృద్ధు రాలు మంగళవారం గ్రామంలోని వ్యవసాయ బావిలో పడి అను మానస్పద స్థితిలో మృతి చెందినట్లు జమ్మికుంట పట్టణ సిఐ కె. రామ చంద్ర రావు ఒక ప్రకటనలో తెలిపారు. మృతురాలి కొడుకు అనుదీప్ తెలిపిన వివరాల ప్రకారం తన తల్లిని పరకాల రాజేశం, సరోజన, శ్రీనివాస్, సదానందం, వేగోలపు సునీత అనువారు తిట్టి గొడవపడినారని అవమానభారంతో తన తల్లి ఆత్మహత్య చేసుకుందని కానీ ఆమె మరణంలో అనుమానం ఉన్నదని మృతురాలి కొడుకు పరకాల అనుదీప్ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి కొడుకు పరకాల అనుదీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట పట్టణ సిఐ కె. రామచంద్ర రావు తెలిపారు.

## విద్యుదాఘాతానికి గురై దొంగ మృతి

**- వివరాలను వెల్లడించిన ఎస్ఐ**

యైటింక్లయిన్‌కాలనీ, (ప్రభాతవార్త:



గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి జనగామ గ్రామ సమీపంలో గల 33 కెవి లైన్ కాపర్ రాడ్‌ను కట్ చేస్తున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురై సాగర్ల క్రిష్ణ స్వామి (27) అక్కడికక్కడే మృతి చెందినట్లు టూటౌన్ ఎస్ఐ శ్యాం పటేల్ తెలిపారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. కమాన్‌పూర్ మండలం పిల్లిపల్లెకు చెందిన సాగర్ల క్రిష్ణ స్వామి సోమవారం సాయంత్రం తన ద్విచక్ర వాహనంపైన జనగామకు చేరుకొని సిహెచ్‌పి ప్రాంతంలో 33 కెవి లైన్ పైకి ఎక్కి కాపర్ రాడ్ కట్ చేస్తున్న క్రమంలో కరెంట్ షాక్ తగిలి సగానికి పైగా కాలిపోయి కింద పడటంతో తల పగిలి మృతి చెందినట్లు తెలిపారు. గతంలో అతనిపై విద్యుత్ కాపర్ వైర్లు దొంగతనం కేసులున్నట్లు ఎస్ఐ తెలిపారు. క్రిష్ణ స్వామి గత నెల 28న లక్ష రూపాయల పూచికత్తుపై ఎలాంటి నేరాలు చేయకుండా సంవత్సరం పాటు ఉంటానని అనడంతో బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో మళ్లీ దొంగతనం చేసేందుకు ప్రయత్నించగా, ఈక్రమంలో మృతి చెందాడని తెలిపారు. మంగళవారం స్థానికులు ఇచ్చిన సమాచారంతో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి భార్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ పరికరాల దొంగలు జాగ్రత్తగా ఉండాలని, దొంగతనాలపై పాల్పడితే పిడి యాక్ట్‌పై సైతం తప్పవని, దొంగలపై నిత్యం పోలీసుల నిఘా ఉంటుందని హెచ్చరించారు.

## బీర్‌పూర్ మండల పలు గ్రామాల్లో
# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బీర్‌పూర్,(ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంతో పాటు నరసింహులపల్లి, తుంగూర్, కొల్వాయి, తాళ్లధర్మారం గ్రామాల్లో పాక్స్ సెర్ప్ వారి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ వినోద్, కెడిసిసి సభ్యుడు రామచంద్రరావు, ఎంపిపి రమేష్, జడ్పిటిసి పద్మరమేష్, వైస్ ఎంపిపి లక్ష్మణరావు, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు కొలుముల రమణ, సర్పంచులు శిల్ప రమేష్, రిక్కల ప్రభాకర్, శ్రీమతిజితేంధర్, యేసు, మహిపాల్‌రెడ్డి, రైతుబంధు సమితి కన్వీనర్ రాజేశం, అడిషనల్ పిడి సుధీర్, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, ఏపిఎం రజిత, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## క్లర్క్ పురుగుల మందు తాగి
# ఆత్మహత్యాయత్నం

జమ్మికుంట, (ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో క్లర్క్‌గా పనిచేస్తున్న పంజాల సతీష్ (35) అనే వ్యక్తి పాఠశాల యాజమాన్యం వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు (గడ్డిమందు) తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో గత 11 సంవత్సరాలుగా క్లర్క్ (అకౌంటెంట్)గా పనిచేస్తున్నాడని పాఠశాల ఆదాయ వ్యయాల్లో తేడాలు వచ్చాయని పాఠశాల యాజమాన్యం, అకౌంటెంట్‌గా రిటైర్డ్ అయి కొత్తగా వచ్చిన ఒక ప్రభుత్వం ఉపాధ్యాయుడు ఒత్తిడి చేయడం వల్ల ఒత్తిడి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు జమ్మికుంటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పాఠశాల యాజమాన్యం వేధింపుల వల్లే తన భర్త ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని బాధితుని భార్య పంజాల కవిత ఆరోపించింది. ఈ సంఘటనపై పాఠశాల యాజమాన్యానికి ఫోన్ చేసి వివరణ కోరగా యాజమాన్యం స్పందించలేదు.


## ప్రమాద లారీ సామాగ్రిని దొంగలించిన
## వ్యక్తుల అరెస్టు

మల్యాల, (ప్రభాత వార్త:



మల్యాల మండలం నూకపల్లి వరద కాలువ వద్ద గత 2017 నవంబర్ 4న జమ్మూ కాశ్మీర్‌కి చెందిన లారీ ప్రమాదానికి గురికాగా ఆ లారీకి చెందిన సామాగ్రి దొంగతనానికి గురికాగా, ఈ మేరకు మల్యాల పోలీస్ స్టేషన్‌లో దొంగతనం కేసు నమోదు చేయగా, సదరు దొంగతనం కేసులో మంగళవారం ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు మల్యాల ఎస్ఐ మంద చిరంజీవి తెలిపారు. ఈ మేరకు జగిత్యాల అంగడి బజార్‌కు చెందిన బద్ద గోపాల్ సింగ్, జగిత్యాల పరిధిలోని టిఆర్ నగర్‌కు చెందిన జాని మహేందర్‌లపై సదరు ప్రమాదానికి గురైన లారీ సామాగ్రిని దొంగలించి వాటిని కరీంనగర్ ఆటో నగర్ చెందిన కడమంచి సాయినాథ్ అనే వ్యక్తికి 60వేల రూపాయలకు అమ్ముకున్నట్లు విచారణలో తేలిందని ఎస్ఐ చిరంజీవి తెలిపారు. ఈ మేరకు మొదటి నిందితులు ఇద్దరి వద్ద రూ. 45వేలు స్వాధీనం చేసుకుని దొంగతనంగా అమ్మిన సామాగ్రిని కొనుగోలు చేసిన సాయినాథ్ పై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

# నేరాలు-దారుణాలు



## పురుగుల మందు తాగి
## యువకుడు మృతి

గొల్లపల్లి,(ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మానాల మధుకర్(19) ఇంటర్మీడియెట్ చదివి ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటు న్నాడు. ఇంట్లోనే ఉండడం వలన మాన సికంగా ఒత్తిడికి లోనయి సోమవారం రోజున రాత్రి 8 గంటలకు ఇంటివద్ద పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు జగిత్యాలలోని శ్రద్ధ ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని నోవా ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 7.20 గంటలకు మరణించాడని అతని తల్లి మానాల ఎల్లవ్వ తెలుపగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## తపస్ రాష్ట్ర కార్యదర్శిగా వీరమల్ల
## వెంకటరమణరావు నియామకం

కొడిమ్యాల,(ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వీరమల్ల వెంకటరమణ రావు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా హైదరాబాద్‌లోని తపస్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన వెంకటరమణ రావును కొడిమ్యాల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముమ్మాడి హరికృష్ణ, ఎనుగు ఆదిరెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినిపల్లి ప్రసాద్‌రావు, జిల్లా సభ్యులు నాంపెల్లి మల్లేషం, గోనేపెల్లి శ్రీనివాస్, గుడి భూపతిరెడ్డి, ఎర్రోజు మోహనాచారి, బొమ్మ సురేష్, మండల బాధ్యులు కొండూరి సతీష్, మంచాల జగన్, రాము, గాదె వెంకటేష్, వుచిడి వనజ, ప్రణీత, మంజుల, చొప్పదండి లావణ్య, వసంత, తదితరులు అభినందించారు.

## ప్రపంచ దేశాలు మెచ్చిన నాయకుడు మోడీ

పాలకుర్తి, (ప్రభాతవార్త:



భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలు మెచ్చిన నాయకుడని, ఆయన నాయకత్వంలో గత 8 సంవత్సరాల నుంచి దేశం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు సోమారపు సత్యనారాయణ అన్నారు. ఈ నెల 12న ప్రధాని నరేంద్ర మోడీ ఆర్ఎఫ్‌సిఎల్‌ను జాతికి అంకితం చేసేందుకు పారిశ్రామిక ప్రాంతానికి రానున్నారని, ఆయన పర్యటనను బిజెపి శ్రేణులు విజయవంతం చేయాలని సోమారపు సత్యనారాయణ కోరారు. నరేంద్ర మోడీ గత ఎనిమిది సంవత్సరాల నుంచి జాతీయంగా, అంతర్జాతీయంగా చేస్తున్న పనులను అందరూ కొనియాడుతున్నారని అన్నారు. చైనా దేశం, భారత దేశంతో స్నేహాన్ని పెంచుకునేందుకు తహతహలాడుతుందని అన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు భారత దేశంతో స్నేహ హస్తం అందుకోవాలని చూస్తున్నాయని సోమారపు సత్యనారాయణ అన్నారు. భారత దేశానికి శత్రు దేశంగా భావిస్తున్న పాకిస్తాన్‌లో కూడా ఇటీవల నరేంద్ర మోడీ జిందాబాద్ అంటూ అక్కడి ప్రజాప్రతినిధులు నినాదాలు సైతం ఇవ్వడం జరిగిందని అన్నారు. కరోనా కాలంలో నరేంద్ర మోడీ పని తీరు అందరికీ తెలిసిందేనని అన్నారు. 12లక్షల టన్నుల యూరియాను ఉత్పత్తి చేస్తుందని అన్నారు. 12న జరుగబోయే మోడీ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, పార్టీ నాయకులు తరలి రావాలని ఆయన మరోసారి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు సోమారపు అరుణ్ కుమార్, మండల బిజెపి అధ్యక్షులు పత్తి సంజీవ్, బిజెపి నాయకులు మాదాసు రాజేశం, బాలసాని మల్లేష్, కొత్తూరి విజయేందర్, బైరి తిరుపతి, పాత దేవేందర్, గోంధ్ర శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, కడారి నర్సయ్య, బత్తిని సంతోష్ తదితరులున్నారు.

# ప్రతి పేదవారికి సేవచేయాలన్నదే తమ ఆలోచన

## - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజవర్గంలోని ప్రతి పేదవానికి సేవచేయాలన్నదే తమ ఆలోచన అని దీనిలో భాగంగానే పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో అమ్మకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచనలో భాగంగానే మంథని ఆర్టీసీ బస్టాండ్‌లో చంటిపిల్లలకు పాలిచ్చేగదిని ప్రారంభించామని జడ్పీ చైర్మన్ పుట్ట శైలజ అన్నారు. మంగళవారం మంథని ఆర్టీసీ బస్టాండ్‌లో చంటిపిల్లల తల్లులు పాలుఇవ్వటానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటివారి కోసం బస్టాండ్‌లో అమ్మకు గౌరవం పేరుతో ప్రత్యేక గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన శ్వాస,ధ్యాస అంతా పేదవారి



సంక్షేమం కోసమేనని పేదవారికి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టుతున్నామని తాము చేసే ప్రతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ వారు కాపీ కొడుతున్నారని కాని పేవారి కన్నీటిని మాత్రం పట్టించు కోవటం లేదన్నారు. బస్టాండ్‌లో చంటి పిల్లలకు తల్లిపాలు ఇచ్చే గది ఏర్పాటు కోసం ఆర్టీసీ అధికారులు తమకు సహాకరించారని ఆయన అన్నారతు. మంథని నియోజకవర్గంలో తాము అధికారం లోకి రాకముందు వచ్చిన తరువాత అభివృద్ధి పనులపైన ప్రజలు బేరీజు వేసుకునిచర్చించు కోవాలన్నారు. 40ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనాడు పేదల కన్నీళ్లు పట్టించు కోలేదన్నారు. మంథని ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధిలో తనపాత్ర చాలా ఉందన్నారు. మంచి సంకల్పంతో ఏర్పాటు చేసిన బేబి ఫీడింగ్ గదిని తల్లులు పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఆర్టీసీ డిఎం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా దేవాలయం మూసివేత

ధర్మపురి, ప్రభాతవార్త :



చంద్రగ్రహణం సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని మంగళ వారం ఉదయం 5 గంటలకు మూసి వేశారు. అంతకు ముందే దేవాలయంలో స్వామి వారలకు పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయంలోని అనుబంధ దేవాలయాలతో పాటు ప్రధాన ఆలయాన్ని మూసివేశారు. తిరిగి బుధవారం ఉదయం 6 గంటలకు తెరిచిన అనంతరం సంప్రోక్షణ పూజలు నిర్వహించడం జరుగుతుందని పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు దర్శించుకోవచ్చని దేవస్థానం ఈవో శ్రీనివాస్ తెలిపారు

## మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదిన వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు చింతకుంట విజయరమణారావు జన్మదిన వేడుకల్ని మంగళవారం ఎలిగేడు అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సుల్తాన్‌పూర్ సర్పంచి అర్సనపల్లి వెంకటేశ్వరరావు,ఉపసర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కోరుకంటి వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచులు కొండ తిరుపతిగౌడ్,బాసంపెల్లి కొండయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు రమేష్,ఏలేటి వెంకట్రెడ్డి, విద్యాసాగర్, భూమేష్,పెద్ది రాజయ్య, పోల్సాని అనిల్ రావు, బోగి సతీష్,బండ రమేష్, రంజిత్,గోపి, శ్రీకాంత్, విక్రమ్, అజయ్, జానీ,సమ్మయ్య, భూమయ్య, రాజేశం, అప్రోచ్ ఓదెలు,నంబయ్య, శ్రీను,మల్లేశం,అనిల్ వీరేశం,రమేష్ పాల్గొన్నారు..

## ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో టీపిసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శి చాట్లవిజయ భాస్కర్, నాయకులు ఓరుగల శ్రీనివాస్, తోట మల్లేశం, చాట్ల ప్రశాంత్, శ్రీనివాస్ గౌడ్, గర్వంద రమేష్, జితేందర్, నిచ్చిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి అనుమల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి నేతృత్వంలోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, కార్యదర్శి భాజన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు కృష్ణప్రసాద్, రిజ్వాన్, అంజిరెడ్డి, సత్యనారాయణ, వెంకటి, నర్సయ్య, అజయ్, రిహాన్, సలీం, బారీ, అస్రార్ పర్ధీన్, అయుబ్ తదితరులు పాల్గొన్నారు.

### కథలాపూర్‌లో...

కథలాపూర్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అనుమల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రానున్న రోజుల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేయడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, ఎంపీటీసీ పులి శిరీషహరిప్రసాద్, నాయకులు వంశీ, రాములు, సుదర్శన్, భూమయ్య, మొయినొద్దీన్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌పోలు నూతన టెక్నాలజీ కోసం దోహద పడుతాయి

ముత్తారం, ప్రభాతవార్త.



ఫోటో ఎక్స్పోలు నూతన టెక్నాలజీ కోసం దోహద పడుతాయని ముత్తారం మండల ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు అనుము వీరా స్వామి అన్నారు. ఫోటో, వీడియో గ్రాఫర్ల జిల్లా సంక్షేమ సంఘం ఆదేశాలతో మంగళవారం ముత్తారం మండలంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ బేతి రాములు చేతుల మీదుగా మంగళవారం ఫోటో ఎక్స్పో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరాస్వామి మాట్లాడుతూ ఈ నెల 18, 19, 20న హైదరాబాద్‌లోని కెబిఆర్ కన్వెన్షన్ హాల్ ఎల్‌బినగర్‌లో ఫోటోగ్రాఫర్ల కోసంతెలంగాణ రాష్ట్ర అసోసియేషన్, ఫోటో టెక్ ఆధ్వర్యంలో ఎక్స్పోను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వైద్య రాజేందర్, కోశాధికారి గుట్ల తిరుపతి, సలహాదారులు సముద్రాల శంకర్, ప్రచార కార్యదర్శి చొప్పరి రమేష్, దేశిని రాజు,వెంగల రాజు, సముద్రాల రాజేందర్, నరేడ్ల క్రాంతి, అనుమ ప్రశాంత్, గోస్కుల కుమారస్వామి, దేశిని భూమయ్య, ఇనుముల కుమార్, కొత్తూరు వేణుచారి, సభ్యులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కోరుట్ల వార్త

## స్వర్ణకారులను ఆదుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో కార్పోరేట్ స్థాయిలో జ్యువెల్లరీ షాప్‌ను ప్రారంభించడాన్ని నిలిపివేసి స్వర్ణకారులను ఆదుకోవాలని స్వర్ణకార సంఘ అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్ అన్నారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద వ్యాపార, కార్మిక, యువజన సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు రుద్రంగి విశ్వబ్రాహ్మణ సంఘం, తుఫ్రాన్ స్వర్ణకార సంఘ సభ్యులు నాగరాజు, రాజు, రవిచారి, కమల్‌రాజు, హన్మాన్ వీరబ్రహ్మం, నవీన్, ప్రవీణ్, కమల్‌లు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, తొగిటి రమేష్, కరుణాకర్, రాజు, ఉదయ్‌శర్మ, నరేష్, అశోక్, భాస్కర్, మోహన్, ప్రవీణ్, రాంప్రసాద్, శ్యాంసుందర్, మహేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత షుగర్ పరీక్షలు


కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణంలోని కోటి నవదుర్గా మహిళా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కల్లూర్‌రోడ్‌లోని సమీకృత మార్కెట్‌లో సుమారు 50మందికి షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు ఆడెపు కమలమధులు మాట్లాడుతూ షుగర్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం దశల వారీగా పరీక్షలు నిర్వహించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కనపర్తి రమ, కోశాధికారి వనపర్తి రమ్య, జోన్ చైర్మెన్ చాప వందన, ఎఎన్ఎం బుజ్జమ్మ, ఆశా వర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

పెగడపల్లి - ప్రభాతవార్త :



రైతుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం అని జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, నందగిరి సింగల్‌విండో చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి అన్నారు. మండలంలోని నందగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో ఐత్‌పల్లి, నామాపూర్, మ్యాకవెంకయ్యపల్లి గ్రామాలలో మంగళ వారం వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. చైర్మన్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి మోస పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, రైతు బంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, సర్పంచ్‌లు కొండయ్య, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, ఇనుగండ్ల లక్ష్మీ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, కో అప్షన్ సభ్యులు రహీం, డైరెక్టర్లు రాజ్ మహమ్మద్, కనుకమ్మ, రాయమల్లు, బ్రహ్మానంద రెడ్డి, మల్లారెడ్డి, సిఈవో రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుని ఎన్నిక

### : ఆయిల్నేని నరేంధర్‌రావు నియామకం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



భాగ్యనగరంలో జరిగిన టిపస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అయిల్నేని నరేంధర్ రావు ప్రధానోపా ధ్యాయులు ఎంపిపిఎస్ ధరూర్ కాలనీ జగిత్యాల అర్బన్‌ని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వారిని జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షులు శనిగారపు రాజేంధర్, ప్రధాన కార్యదర్శి నాగమల్ల రమేష్,డి. గోవర్ధన్, ఆది. గంగారెడ్డి, రాజశేఖర్ శర్మ,రాచర్ల శ్రీనివాస్,తోగిటి సతీష్, కుక్కల రమేష్,టి. మంజూల,ఎల్. మంజూల, స్వరూపారాణి,జయ రాజేశ్వరి,కే. రజిని,జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్పల్లి ప్రసాద్‌రావులు తదితరులు అభినందించారు.

## సుప్రీం తీర్పు పట్ల హర్షం

రామడుగు ప్రభాతవార్త:



సమాజంలోని అన్ని వర్గాల ప్రజలందరికి విద్య ఉద్యోగాలలో సమాన అవకాశాలు దక్కినప్పుడే బేదాలు లేకుండా జీవించే వీలు ఉంటుందని బావించి అగ్రవర్ణల్లోని పేదలకు కేంద్ర ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్‌లను వ్యతిరేకిస్తూ దాఖలైన అన్ని పిటిషన్‌లను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రత్మక తీర్పు పట్ల రెడ్డి సంఘాల ఐక్య వేదిక జిల్లా పాధ్యాక్షులు కొన్న వేణుగోపాల్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు దూరదృష్టితో ఆలోచన చేసి న్యాయమైన తీర్పు ఇచ్చిందని తీర్పు పట్ల పూర్తిగా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. 2019లో కేంద్ర ప్రభుత్వం 103వ రాజ్యాంగ సవరణ ద్వారా అగ్రవర్ణ పేదల కోసం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను ప్రవేశపెట్టడం వల్ల ఏ వర్గానికి నష్టం కలగదని అదనంగా సీట్లు ఉద్యోగాలు 10% కల్పించడమే దీని ఉద్దేశ్యమే తప్ప ఏ వర్గానికి వ్యతిరేకం కాదని అన్నారు. ఎంతోమంది ప్రతిబావంతులైన అగ్రవర్ణపేదలకు తీవ్రంగ నష్టపోతున్నారని ఎవరికి నష్టం జరగకుండా మేజర్ జనరల్ సిన్హా కమిషన్ పూర్తి అధ్యయనం చేసి ఇచ్చిన నివేదిక ఆదారంగా ఈ రిజర్వేషన్‌లను కల్పించడం జరిగిందని అన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు జన్మదిన వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు జన్మదిన వేడుకలను పెద్దపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తాలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి ఘనంగా చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సెలర్ భూతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో విజయ రమణారావుచేతుల మీదుగా అన్నదానం చేశారు. రంగంపల్లిలోని విజయ రమణారా రావు నివాసంలో జన్మదినం ను పురస్కరించుకొని ఆయన చేతుల మీదుగా ముత్యాల నరేష్, జడల రాజు ఆధ్వర్యంలో నూతన పాటను ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షుడు కడార్ల శ్రీను ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సురేష్ గౌడ్, భూతగడ్డ సంపత్, కడర్ల శ్రీనివాస్, తాండూరి శ్రీమాన్, నెత్తెట్ల కుమార్, తూముల సుభాష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, సయ్యద్ మస్రత్, దొడ్డుపల్లి జగదీష్, ఎండి.సర్వర్, కొమ్మ శ్రీనివాస్, కారెంగుల రమేష్, గంగుల వెంకటేష్, ఎండి.ఖలీం తదితరులున్నారు.

## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన బేడ బుడగజంగం నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జగిత్యాల పట్టణ బేడబుడగ జంగాల,గోత్రాల సంఘ సభ్యులు తమ సంఘానికి టిఆర్‌నగర్‌లో స్మశాన వాటికకు స్థలం కేటాయించిన సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్య వాదాలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మనిషి చివరి మజిలీ గౌరవ ప్రదంగా సాగాలనే కోరుకుంటారు అని ముఖ్యమంత్రి కెసిఆర్ గౌరవ ప్రదచివరి మజిలీ కోసం బేడబుడగ జంగాల,గోత్రాల సంఘాలకు స్థలం కేటాయించాలని అధికారులను ఆదేశించగా టిఆర్‌నగర్‌లో స్థలం కేటాయించడం జరిగిందని సోమవారం అధికారులతో కలిసి స్థలం పరిశీలన సైతం చేయటం జరిగిందని అన్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు సైతం కేటాయిస్తానని హామీ ఇచ్చారు.అన్ని కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రజల ఆస్తి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయటమే ప్రభుత్వ భాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వానరాసి మల్లవ్వ తిరుమ లయ్య, జుపెల్లి భాస్కర్‌రావు, కనకయ్య, జనార్ధన్, వెంకట య్య, రాములు, రాజు, రాజేశ్వర్, పోచయ్య, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన రజకసంఘం నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ రజక సంఘ నాయకులు జగిత్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రజక కుల వృత్తికి సంబంధించిన పనులను,పోస్టలను రజక సంఘానికి కేటాయించాలని వినతిపత్రాన్ని అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రజక సంఘానికి సంబందించిన పనులు వారికే కేటాయించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్,నాయకులు అంజయ్యగౌడ్,తిరుపతి,అధ్యక్షులు రాజు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నిదుల జాప్యంతో గాడి తప్పిన పంచాయితి పాలన

రామడుగు ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ నిధుల జాప్యంతో గ్రామ పంచాయితి పాలన గాడి తప్పిందని పలువురు సర్పంచ్‌లు ఆవేదన చెందారు. ఈ మేరకు మంగళవారం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బండ అజయ్‌రెడ్డి ఆద్వర్యంలో మండ కేంద్రంలోని విన్నర్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామ పంచాయితి నిధులు మెయింటెనెన్స్ కూడా సరిపోవడం లేదని చిన్న గ్రామ పంచాయితిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నాయని అన్నారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ పార్లమెంట్ పరిధిలోని రామడుగు మండలానికి నిదులు తేవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. బండి సంజయ్ ఇప్పటి వరకు రాష్ట్రానికి ఎన్ని అభివృద్ధి నిధులు తెచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## సెలూన్ రంగంలో రిలయన్స్ ప్రవేశాన్ని అడ్డుకుంటాం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సెలూన్ రంగంలో రిలయన్స్ ప్రవేశించే కుట్రలను అడ్డుకుంటామని నాయి బ్రాహ్మణ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సూత్రపు పరమేశ్వర్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ కుల వృత్తిని నమ్ముకొని అనాదిగా జీవనం సాగిస్తున్న నాయిబ్రాహ్మణులను రోడ్డుపై పడేసేందుకు రిలయన్స్ సంస్థ చర్యలను ప్రతీ ఒక్కరూ తిప్పికొట్టాలని అన్నారు. నాయి బ్రాహ్మణుల మనుగడను ప్రశ్నార్థకంగా మార్చే రిలయన్స్ ఎత్తుగడలను సాగినివ్వబోమని, నాయిబ్రాహ్మణులంతా కలిసి కట్టుగా అడ్డుకోవాలని, ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడిగా వోడ్నాల రాజశేఖర్ నియామకం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియుఎస్ భాగ్యనగరంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వొడ్నాల రాజశేఖర్ ఎంపిపిఎస్ బావా జీపల్లె జగిత్యాల రూరల్ మండలం రాష్ట్ర ఉపాధ్యా క్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తపస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా ఎన్నికైన వొడ్నాల రాజశేఖర్‌ని జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు శ్రీకూర్మచలం రఘునందన్,ప్రధాన కార్యదర్శి కొండూరి రజినీకాంత్,గుండు రామకృష్ణ, నందెల్లి మదన్మోహన్‌రావు, అన్నదాస్ మురళి,మధు మునీంధర్, రవీష్,సంఘం జయ,పిప్పరి శ్రీనివాసమూర్తి,జంగిలి గంగాధర్,కొల్ముల శ్రీనివాస్, చుక్క మల్లికార్జున్,గుగ్గిల్ల నర్సయ్య,తుంగతుర్తి కిరణ్,చిక్కుల రమేష్, కస్తూరి శ్రీధర్,గడ్డం తిరుమలరెడ్డి,గుర్రం సత్యనారాయణగౌడ్, కోటేశ్వరరావు, దువ్వ రవీంధర్ తదితరులు అభినందించారు.

## వైభవంగా మడలేశ్వర శివాలయంలో దీపారాధన

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



కార్తీక పౌర్ణమిని పురష్క రించుకుని పట్టణంలోని కళా నగర్‌లోని మడలేశ్వర శివాల యంలో సోమవారం రాత్రి సమ యంలో తులసి కళ్యాణ మహో త్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టు పెద్ద ఎత్తున మహిళలు దీపా రాధన చేసి ఊసిరి చెట్టు కింద దీపా రాధనతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వహకులు పిప్పెర దశరథం, పుల్లూరి హంసయ్య, గంగరాజం, తిలక్, రమేష్, పిప్పెర రాజు, కమిటి సభ్యులు, మహిళ భక్తులు పాల్గొన్నారు.

## 12న జరిగే ప్రధాని మోడీ సభను జయప్రదం చేయండి

### - మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఈ నెల 12న ఆర్‌ఎఫ్‌సిఎల్‌ను జాతికి అంకితం చేసేందుకు ప్రధాని మోడీ రామగుండంకు వస్తున్నారని, ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు సొమారపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. యైటింక్లయిన్‌కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోని అగ్ర దేశాల సరసన భారత దేశాన్ని నిలుపుతున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని అన్నారు అటువంటి గొప్ప వ్యక్తి సభను జయప్రదం చేయాల్సిన అవసరం ప్రజలపై ఉందని అన్నారు. ప్రధాని మోడీ సభన రైతులు, మేధావులు, యువకులు,మహిళలు, కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి, బద్రి దేవేందర్ పటేల్,కటకం సతీష్, పానుగంటి రాము తదితరులున్నారు.

మెటుపల్లి వార్త

# రైతుల గుండెకాయ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ

### -షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటి అధ్యక్షుడు రాజరెడ్డి



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

చెరుకు రైతుల గుండెకాయ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ అని షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటి అధ్యక్షుడు గురుజుల రాజరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీ మూతపడటంతో నేడు రైతుల పరిస్థితి దీనంగా మారిందని అటు పరిశ్రమను నమ్ముకున్న కార్మికులకు ఉపాధి లేక రోడ్డు పడ్డారాని ఆవేదన వ్యక్తం చేశారు. షుగర్ ఫ్యాక్టరీని తెరవాలని జిల్లా వ్యాప్తంగా రైతులందరూ సుదీర్ఘకాలంగా పార్టీలకతీతంగా పోరాటం చేస్తున్నారాని కానీ ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు ఎలాంటి సమాధానం రాలేదని మండిపడ్డారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతుల పరిస్థితి దయానీయంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ తెరవడం కొరకు పోరాటంను మరింత ఉధృతం చేసి ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామని అందులో భాగంగా ఈనెల 11న మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో ఉదయం 11గం.లకు రైతు రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని ఇట్టి సమావేశంలో కోరుట్ల నియోజకవర్గంతో పాటు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు, రైతు నాయకులందరూ కలిసి తీసుకునే సమిష్టి నిర్ణయాంలో భాగంగా సమావేశానికి రైతు సోదరులందరూ తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో గోపిడి అంజిరెడ్డి, కోట రమేష్, శంకర్, కోల రాజేందర్, బాయిని లింగారెడ్డి, కౌన్సిలర్ యామరాజయ్య, రాపల్లి లక్ష్మణ్, కంతి హరి కుమార్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా కౌండిన్య మహర్షి జయంతి వేడుకలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని వెల్లుల్ల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘ మూల పురుషుడు శ్రీశ్రీ కౌండిన్య మహర్షి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి గ పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో గౌడ పంఘ అధ్యక్షుడు కోలు పెద్ద గంగారాంగౌడ్, చెక్కిళ్ల గంగారాంగౌడ్, మెట్‌పల్లి మండల గౌడ సంఘ అధ్యక్షుడు జుంగుల మారుతిగౌడ్, కౌండిన్య మహర్షి వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్, జనరల్ సెక్రటరి మహేష్‌గౌడ్, మరిపెల్లి కార్తీక్‌గౌడ్, యూత్ ఉపాధ్యక్షుడు కుంట శ్రీకాంత్‌గౌడ్, ఉత్కం శ్రీనివాస్‌గౌడ్, పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ వర్కర్స్ కనీస వేతనాలు చెల్లించాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



రాష్ట్రంలోని గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం రూ.10వేలు ఇవ్వాలని ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి యూసుఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పంచాయితీ కార్మికులకు పదివేల వేతనం పిఎఫ్, ఈఎస్ఐ భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిపి నుండి 50శాతం జీతాలు ఇవ్వాలని 2021 జనాభా ప్రకారం 500మందికి ఒక్కరిని నియమించాలని పండగ జాతీయ ఆర్జిత సెలవులు ఇవ్వాలని, మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిపి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 20న కొత్తగూడెంలో తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ మహాసభకు కార్మికులు తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా నూతన కమిటిని ఎన్నుకోగా అధ్యక్షుడిగా జోగ దీక్షిత్, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఉస్మాన్, ఉపాధ్యక్షులుగా బొజ్జరాజన్, కె.జగన్, గంగనర్సయ్య, మంథని రాజు, కార్యదర్శులుగా దుర్గయ , సురేష్, శ్రీనివాస్, రాజం, కొత్తూరి రాజులు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ ఫెడరేషన్ కార్యదర్శి వెంకట్రాజం, జిల్లా కార్మిక సంఘ నాయకులు ఎండి ఉస్మాన్, సుతారి రాములు, ముక్కురం, చిన్న విశ్వనాథం, రాదా సరస్వతి, రాంబాబులు పాల్గొన్నారు.

## ఘనంగా గురునానక్ జీ 553వ జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని ఆదర్శనగర్‌లో గురుద్వార్ మందిరంలో గురుగోవింద్ సింగ్ ప్రబంధ్ కమిటి ఆధ్వర్యంలో గురునానక్ జీ 553వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నయన్ బుద్ధిష్ట్ సొసైటీ కమిటి సభ్యులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురూద్వార్ సభ్యులు బొద్దు ఈశ్వర్‌సింగ్, అధ్యక్షుడు చరణ్‌సింగ్, బల్విర్ సింగ్, బల్జిత్ సింగ్, సురేంధర్ సింగ్, దయ్యు రఘు, గోరుమంతుల సురేంధర్, నీరటి నరేంధర్, గోరుమంతుల మురళి, మ్యాకల ఉపేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి

### -బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఈనెల 12న భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనలో భాగంగా రామగుండం ఎరువుల కర్మాగారాన్ని జాతికి అంకితం చేస్తున్న తరుణంలో రామగుండంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న బారీ బహిరంగ సభను బిజెపి రాష్ట్ర నాయకుల సూచనల మేరకు విజయవంతం చేయాలని బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ తెలిపారు. మంగళవారం బిజెపి ముఖ్యకార్యకర్తలతో, వివిధ మోర్చాల, బూత్ ఇంచార్జిలతో పట్టణంలో నిర్వహించిన సమావేశంలో బిజెపి పట్టణాధ్యక్షుడు మాట్లాడుతూ ఎరువుల కర్మాగారం ప్రారంభోత్సవానికి మెట్‌పల్లి నుండి బిజెపి కార్యకర్తలను, అభిమానులను ఆధిక సంఖ్యలో తీసుకెళ్ళాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం నాయకులు సాంబారి ప్రభాకర్, పూదరి అరుణ, గుంటుక సదాశివ్, మిట్టపల్లి సాయికుమార్, మన్నె గంగాధర్, దొనికెల నవీన్, ఆర్మూర్ రంజిత్, కుడుకుల రఘు, కలికోట శ్రీకాంత్, తోకల సత్యనారాయణ, శ్రీనివాస్, జెట్టి రూపేష్, భీమనాథ్ విజయ్, కలాలి రాజరెడ్డి, అనిల్‌గౌడ్, రాజ్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమాయకులను మోసం చేస్తున్న మోసగాళ్ళపై చర్యలు తీసుకోవాలి

### -టిజెఎస్ మండలాధ్యక్షుడు కంతి రమేష్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెట్‌పల్లి, కోరుట్ల ప్రాంతాలలోని యువకులకు ఉచితంగా గోవాకు విమాన టికెట్లు, వసతి, లాడ్జి, డ్రగ్స్, అమ్మాయిలను సరఫరా చేస్తామని మాయమాటలతో ఉచ్చులో పడవేసి ఒక్కొక్కరి నుండి మినిమం రూ.1లక్షను తీసుకరావాలని ప్రోత్సాహిస్తూ జూదం, గ్యాబ్లింగ్ ఆడించి కమీషన్ల రూపంలో లక్షరూపాయలు దండుకుని ఎన్నో కుటుంబాలను రోడ్డు పైకి తీసుకవచ్చిన ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన మోసగాళ్ళయిన ఇద్దరు అన్నదమ్ముల పట్ల యువకులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టిజెఎస్ మండలాధ్యక్షుడు కంతి రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసగాళ్ళయిన ఇద్దరు అన్నదమ్ముల మాటలు వినకూడదని మాయమాటలు విని వారి ఉచ్చులో పడి ఆర్థికంగా , ఆరోగ్యపరంగా నష్టపోకూడదని కోరారు. అలాగే మన రాష్ట్రంలో జూదం నిషేధం ఉండడంతో గోవా రాష్ట్రంలోని పబ్బులకు, క్లబ్బులకు తీసుకెళ్ళి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఆధికారులను కోరుతున్నట్లు తెలిపారు.

## ఘనంగా పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పుట్టినరోజును పురష్కరించుకుని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం కేక్ కట్ చేసి జన్మదిన సంబురాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెట్టి లింగం మాట్లాడుతూ రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి రావడం ఖాయమని ఇది పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సారథ్యంలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లూరి మహేందర్‌రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లక్ష్మణ్, పుల్ల రాజగౌడ్, అబ్దుల్ షకీల్, కోటగిరి చైతన్య, రంగు ఆశోక్, పడాల నర్సయ్యా, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్‌లో పోసిన ధాన్యాన్ని మండల బిజెపి నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ఇంకా ప్రారంభించకపోవడంతో రైతులు గత 15రోజుల నుండి తీవ్ర అవస్థలకు గురవుతున్నారాని సరైన తాగునీటి సదుపాయం కూడ లేదన్నారు.. అలాగే వర్షం వస్తే దాన్యం తడవకుండా ఉండటానికి తాటిపత్రాలు అందుబాటులో ఉంచాలని ధాన్యం కాంట పూర్తయిన తరువాత ఖచ్చితంగా రైతులకు తుకానికి సంబంధించిన రసీదు ఇవ్వాలని ఆధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దెశెట్టి భూమేష్, సాతారం ఎంపిటిసి శ్రీనివాస్, మల్లారపు వేణు, గయ్యు మల్లేష్, గోపిడి శ్రీను, గుర్రం రాజగౌడ్, పుప్పాల మహేష్, రాజు, స్వామి, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఎస్‌పై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

ఆర్థికంగా వెనుకబడిన అగ్రకుల పేదలకు ప్రభుత్వం కల్పించిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు,తొలగించడం వీలుకాదని యధావిధిగా కొనసాగించాలని సుప్రికోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధనయక్షుడు కూర అంజిరెడ్డి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ 2019లో కేంద్ర ప్రభుత్వం 103వ రాజ్యాంగ సవరణ ద్వారా అగ్రవర్ణ పేదలకు 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ప్రవేశపెటిన కొంత మంది వ్యతిరేకిస్తు సుప్రిం కొర్టును ఆశ్రయించారన్నారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు అగ్రకుల పేదలకు కల్పించిన రి జ ర్వే ష న్ లు రాజ్యాంగబద్ధమేనని తీర్పును స్వాగ తిస్తున్నాని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ద్వారా సామాజిక వర్గానికి వ్యతిరేకం కాదని ఇతర వర్గాల రిజర్వేషన్‌లకు నష్టం కలగకుండా 10శాతం సీట్లు, ఉద్యోగాలు కల్పించడమే దిని ఉద్దేశ్యం అన్నారు. గతంలో యుపిఎ,ఎన్‌డిఎ ప్రభుత్వాలు అగ్రవర్ణ పేదల స్థితిగతులపై ఏర్పాటు చేసిన మేజర్ జనరల్ సిన్హా కమిషన్ నివేదిక ఆధారంగా ఈ డబ్ల్యూఎస్ కల్పించడం జరుగు తుందని అన్నారు.సుప్రీం కోర్టు తీర్పుతో లక్షలాది మంది అగ్రవర్ణ పేదలకు విద్యా, ఉద్యోగాల్లో లబ్ధిది పోందడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్ రిక్ర్యురిమెంట్‌లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అభ్యర్థులు అందరికి కట్‌అప్ మార్కులు తగ్గించాలని డిమాండ్ చేశారు.




## బిసి విద్యార్థి సంఘం బలోపేతనికి కృషి చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



బిసి విద్యార్థి సంఘం బలోపేతనికి కృషి చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవిగౌడ్ అన్నారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో రవిగౌడ్ మాట్లాడుతూ బిసి విద్యార్థి సంఘం బలోపేతానికి సభ్యత్వ నమోదు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలాలు, జిల్లా కమిటిలు త్వరలో వేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్ధులతో ప్రతి కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతమని అన్నారు. బిసి విద్యార్థి సంఘం నాయకులందరు ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానలపై పోరాటం చేయాలని అన్నారు. ఫీజు రియంబర్‌మెంట్స్, పెండింగ్ స్కాలర్‌షిప్ తదితర విద్యా సమస్యలపై పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసి విద్యార్థి సంఘం సిరిసిల్ల డివిజన్ ఇంచార్జి ఇల్లందుల ప్రకాష్, మండల అధ్యక్షుడు నరేష్, నాయకులు అల్ల నీరజ్, అజయ్, బైరి స్వాతిక్, బోనాల కార్తిక్, ప్రశాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల తరహాలో వర్కర్ టూ ఓనర్ పథకాన్ని అమలు చేయాలి

### సిఐటియూ ప్రధానాకార్యదర్శి గుడికందుల సత్యం

ప్రభాతవార్త,గంగాధర.



సిరిసిల్ల తరహాలో వర్కర్ టూ ఓనర్ పథకాన్ని అమలు చేయాలని సిఐటియూ ప్రధానాకార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. గంగాదర మండలం గర్శకుర్తి గ్రామంలో మంగళవారం చేనేత కార్మికులతో మట్లాడారు. పవర్‌లూమ్ కార్మికులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, 2వందల యూనిట్ల వరకు ఉచిత కరెంటు సౌకర్యం కల్పించాలని అన్నారు. కేంద్రప్రభుత్వం చేనేత వస్త్రాలపై జిఎస్‌టి ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. వడ్డిలేని రుణాలు ఇవ్వాలని కుటీర పరిశ్రమలు ప్రోత్స హించాలని అన్నారు. ఈనెల 20న జరిగే రాష్ట్రమహాసభకు పెద్ద సంఖ్యలో కార్మికులు తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈకార్యకమంలోగర్శకుర్తి చేనేత సంఘం అధ్యక్షుడు గడ్డం నారాయణ, ప్రధాకార్యదర్శి శంకర్, యూనియన్‌నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రభాతవార్త,గంగాధర..



గంగాధర మండలం గట్టు భూతత్కూర్ గ్రామంలో సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి ఆద్వర్యంలో సింగిల్విండో చైర్మన్ తిర్మల్‌రావు మంగళ వారం ప్రారంబించారు. గ్రామంలో సౌకర్యార్థం ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి ప్యాక్స్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండలపరిషత్ ఉపాధ్యాక్షులు కంకణాల రాజగోపాల్‌రెడ్డి, ప్యాక్సు డైరెక్టర్లు బుర్ర నాగరాజు, శంకర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం నూతన పార్లమెంట్ భవనానికి ఆయన పేరు పెట్టాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాలో ప్రజాసంఘాల జెఏసి, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆధ్వర్యంలో నియోజకవర్గం, జిల్లా నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయానికి కెసిఆర్ అంబేద్కర్ పేరు ప్రకటించారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ పేరు నూతన పార్లమెంట్ భవనానికి పెట్టాలని ఈనెల 28,29న ఏర్పాటు చేసిన ఛలో డిల్లీ మహాధర్నా కరపత్రాలను సంఘ నాయకులతో కలిసి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ జెఏసి జిల్లా అధ్యక్షులు బొనగిరి మల్లారెడ్డి, టిఎవైఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెవులమద్ది వినోద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్, జిల్లా ఉపాధ్యాక్షుడు ఎస్.రాజయ్య, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు సుతారి రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలను విజయవంతం చేయలి

సిరిల్ల టౌన్ ప్రభాతవార్త :

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను విజయవంతం



చేయలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రం అశోక్ అన్నారు. మంగళవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షుడు శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఈనెల 9న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా 2వ మహాసభలను సిరిసిల్ల పట్టణంలోని సినారే కళమందిరంలో నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుండి సినారే కళమందిరం వరకు ర్యాలీ ప్రదర్శన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మహాసభలలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పని చేస్తున్న 500 మంది కార్మికులు ప్రతి నిదులు ఉద్యమ పోరాటాలను రుపోందించుకోని నూతన కమిటిని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియి జిల్లా కార్యదర్శి కోడం రమణ, ఉపాధ్యక్షుడు మూశం రమేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుల్తన్ నర్సయ్య, రాజేశం, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త,గంగాధర..



గంగాధర మండలం మధురానగర్ ఎక్సురోడ్‌లో టిపిసిసి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రేస్‌పార్టి ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా జరిపారు. కేక్‌కట్ చేసి సీట్సు పంపిణి చేశారు. టపాసులు పేల్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రాచమల్ల బాస్కర్, కిసాన్‌సెల్ అధ్యక్షులు గంగన్న, నాయకులు తోట కరుణాకర్, నాగేందర్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్, మహేందర్, మల్లేశం, భూపతి, మోహన్, రమేష్, శ్రీనివాస్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విజ్జన్న జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్,ప్రభాతవార్త :

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చింతకుంట విజయ రమణారావు జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అబ్బయ్యగౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజ్జన్న ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి పాల్గొన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటూ ఏ కష్టం వచ్చినా నేను ఉన్నానంటూ గడప గడప తొక్కుతూ వారి కష్టాల్లో పాలుపంచుకుంటున్న విజ్జన్న నిండు నూరేళ్లు సంతోషంగా ఉండి రానున్న రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలుక సతీష్, నాయకులు దామోదర్‌రావు, రవీందర్, కుమార్ కిషోర్, పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, రఫీక్, మొబిన్, తదితరులు పాల్గొన్నారు.



## చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాలు మూసివేత

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని పలు ఆలయాలు చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం అర్చ కులు ఉదయం 11 గంటలకు మూసివేశారు. శివనగర్ శివలయం, వేంకటేశ్వర అలయం, విశ్వనాథ ఆలయం అర్చకులు ఆలయాలను మూసివేశారు.

# చంద్రగ్రహణంతో అంజన్న ఆలయానికి ద్వారా బంధనం

- నేడు ఉదయం 9 గంటలకు భక్తులకు సర్వదర్శనాలు



**మల్యాల, ప్రభాత వార్త:** చంద్రగ్రహణం మూలంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ద్వారాలను అర్చకుల ఆధ్వర్యంలో బంధనం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు శ్రీ స్వామివారికి చందనంతో అలంకరించి తమలపాకులతో అలంకరణ పంచామృత అభిషేకాలను మహా నివేదన నిర్వహించిన అనంతరం అర్చకులు ఆలయ ప్రధాన ద్వారాలను మూసివేశారు. కాగా బుధవారం ఆలయంలో తిరుమంజనము, సంప్రోక్షణ, శ్రీ స్వామివారికి మహానివేదన, పంచామృత అభిషేకాల అనంతరం తిరిగి భక్తులకు ఉదయం 9 గంటల నుండి సర్వదర్శనాలకు అనుమతి కల్పిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# మునుగోడులో తెరాస గెలుపు గెలుపే కాదు

- నైతికంగా బిజెపిదే విజయం - మాజీ శాసన సభ్యులు కటకం మృత్యుంజయం



**వేములవాడ, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపు గెలుపే కాదని మాజీ శాసన సభ్యులు, బిజెపి నాయకులు కటకం మృత్యుంజయం అన్నారు. మంగళవారం స్థానిక భీమేశ్వర గార్డెన్లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నైతికంగా మునుగోడులో బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిదే విజయం అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఓటర్లను ఎన్నో ప్రలోభాలకు గురిచేసిందన్నారు. వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఒక అసెంబ్లీ స్థానానికి ఖర్చుపెట్టి ప్రజస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు. ఒక ఓటుకు వేల రూపాయలను ఇచ్చిందన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికార బలంతో పోలీసులను ఎలక్షన్ కమిషన్ వాడుకుందని మండిపడ్డారు. టిఆర్ఎస్ ప్రభుత్వ మంత్రులు ఎమ్మెల్యేలు మొత్తం మునుగోడులో తిష్ట వేసి ఇష్టారాజ్యంగా హామీలు ఇచ్చి అడ్డదారిలో గెలిచిందని ఎద్దేవా చేశారు. ఒక్క అసెంబ్లీ ఎన్నిక గెలుపు కోసం ఇన్ని కోట్లు ఖర్చు పెట్టడం అవసరమా అని ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ కూడా ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేసి గ్రామాలను దతత్త తీసుకుంటా అనడం చూడలేదన్నారు. పూర్తిగా ముఖ్యమంత్రి దిగజారి పోయాడని పేర్కొన్నారు. ఫలితాల్లో ప్రతి రౌండ్‌లో టిఆర్ఎస్ పార్టీకి 4 వందల ఓట్ల కంటే ఎక్కువ రాలేవన్నారు. మొత్తం చూస్తే బిజెపికి ఓటు బ్యాంకు పెరిగిందని ఒకేసారి అసెంబ్లీ ఎన్నికలు వస్తే అప్పుడు ఎమ్మెల్యేలకు ఎవరి నియోజకవర్గంలో వారికి గోక్కునే సమయం ఉండదని అప్పుడు ఎలాంటి ప్రచారానికి దిగుతుందో చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి బలం పెరిగిందని వచ్చే అసెంబ్లీ ఎనినకల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగురడం ఖాయమన్నారు. మునుగోడులో ఇచ్చిన హామీలను 15 రోజుల్లో ప్రారంభించాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో దొరల పెత్తనం పెరిగిందన్నారు.

**ఎమ్మెల్యే రమేష్‌బాబు రాజీనామా చేయాలి:** వేములవాడ అభివృద్ధి కావాలంటే ఎమ్మెల్యే రమేష్‌బాబు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే నైతికంగా తప్పుకోవాలన్నారు. తప్పుడు పాస్‌పోర్టులు పొంది కోర్టు కేసులను ఎదుర్కొంటూ ఎమ్మెల్యేగా ఉండడం అవసరమా అని మండిపడ్డారు. దక్షిణ కాశీగా పిలువబడుతున్న వేములవాడ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు కూడా ఇలాంటి ఎమ్మెల్యే అవసరమా అని చర్చించుకుంటున్నారని అన్నారు. ఏమాత్రం నియోజకవర్గ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎమ్మెల్యేకు రాజీనాఆ చేసి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, కోల కృష్ణస్వామి, అన్నారం శ్రీనివాస్, రామతీర్థపు హరీష్, హనుమాండ్లు, మనోజ్, బిళ్ళ కృష్ణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపాలు



**పాలకుర్తి, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో డిఎంఎఫ్‌టి నిధుల ద్వారా ఏర్పాట్లు చేస్తున్న సిసి రోడ్ల నిర్మాణంలో పూర్తిగా నాణ్యత లోపంతో జరుగుతున్నాయని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సర్పంచ్ దుర్గం జగన్ డిఎంఎఫ్‌టి నిధుల ద్వారా గ్రామంలో రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ క్రమంలోనే రోడ్ల నిర్మాణ బాధ్యతలను చేపట్టిన వారు పూర్తిగా నాణ్యతకు, నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారు. ఇసుక వాడకంలో పూర్తిగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం డబ్బుల కోసమే ఈ రోడ్ల నిర్మాణం జరుగుతుంది తప్ప పది కాలాల పాట్లు రోడ్లు ఉండే విధంగా పనులు జరగడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలి

- పేదలకు కార్పోరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- వైద్యరంగంపై సిఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించాలని సిఎం కెసిఆర్ వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి పెట్టారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా జనరల్ ఆసుపత్రి(పాత బస్టాండ్)లో పాలియేటివ్ క్రిటికల్ కేర్ యూనిట్‌ను మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం ద్వారా సరైన చికిత్స చేయవచ్చు అని అన్నారు.ప్రజలు నిరంతరం ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా క్యాన్సర్ సోకకుండా చేసే అవకాశం ఉందన్నారు.ఆలన కార్యక్రమం ద్వారా మంచానికే పరిమితమైన రోగులకు వాహానంతో ఇంటివద్దకే వైద్య సేవలు అందించే సదుపాయం ఉందని అన్నారు.జిల్లాకి మెడికల్ కాలేజి,సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని,మెడికల్ కాలేజి చుట్టూరా రహదారి నిమిత్తం 10 కోట్లు కూడా మంజూరు అయ్యాయని అన్నారు.జిల్లా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ కూడా ఏర్పాటు చేశామని,రాష్ట్రంలో 110 దయాలసిస్ సెంటర్‌లు ఏర్పాటు చేసుకున్నాం అని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ద్వారానే సాధ్యం అయిందని అన్నారు.క్యాన్సర్ రోగులకు ఇది ఒక మంచి అవకాశం అని,ఉపయోగించు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ శ్రీధర్, సుపరిండెంట్ రాములు,డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, ఆర్ఎంఓ శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్,రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు మొగిలి, భోగ ప్రవీణ్,కౌన్సిలర్‌లు పిట్ట ధర్మరాజు,కుసరి అనిల్ , క్యాడాసు నవీన్, అల్లె గంగాసాగర్,బొడ్లా జగదీష్,కోరే గంగమల్లు, ముస్కు నారాయణరెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆరిఫ్,నాయకులు పిరోజ్, లవంగ రాజేంధర్,దాసరి ప్రవీణ్,అడువాల లక్ష్మణ్, బాలుసాని శ్రీనివాస్, గంగాధర్, మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

- సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మపురి, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేదరికంలోని కుటుంబాల్లో ప్రమాదాలకు గురై మరణిస్తే బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రానికి చెందిన బాకి రాజనర్సు గత యేడాది క్రితం చేపల వేటకు వెళ్లి పిడుగుపాటుతో మరణించగా, మృతుని కుటుంబానికి ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.6 లక్షల చెక్కును మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా పంపిణీఅ చేసిన డబ్బును సద్వినియోగించుకోవాలని సూచించారు. మంత్రి వెంట డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పురాణపు సాంబమూర్తి, తదితరులు ఉన్నారు.

## చెట్ల నరికివేతపై జరిమానా

**రామగిరి, నవంబర్08, ప్రభాతవార్త:** మండలంలోని చందనాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ ప్రభుత్వ పాఠశాల్లోని పచ్చని చెట్ల నరికివేతపై "వార్త దినపత్రిక"లో పలు మార్లు "వచ్చిన కథనాలతో" స్పందించిన సంబంధించిన జిల్లా పారెస్టు అధికారి శివయ్య ఆదేశాలతో గత శనివారం అధికారులు విచారణలు చేపట్టారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ ప్రభుత్వ పాఠశాల్లో నరికివేతపై వచ్చిన కథనాలతో జిల్లా పారెస్టు అధికారి ఆదేశాలతో అధికారి నాగయ్య విచారణ గత శనివారం చేప్పట్టాగా మూడు యాపతో పాటు మరో నాలుగు చెట్ల నరికివేత జరిగింది నిజమేనని తేల్చారు. ఈ క్రమంలో దీనిపై గ్రామ పంచాయితీ కార్యలయం చెట్లను నరికివేసిన వ్యక్తి మైసయ్యకు రూ.3వేల జరిమానాను విధించినట్లు మంగళవారం అధికారులు సెక్రటరీ, పారెస్టు రేంజ్ అధికారి తెలిపారు.


## మేడిపల్లి ఓపెన్‌కాస్ట్‌ను సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎస్.చంద్రశేఖర్ మేడిపల్లి ఓపెన్‌కాస్ట్‌ను మంగళవారం సందర్శించారు. ప్రాజెక్ట్‌లోని ఎంసాండ్ ప్లాంట్‌ను పరిశీలించారు. ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అవుతున్న సాండ్ క్వాలిటీని పరిశీలించారు. ఎంసాండ్ ద్వారా ఉత్పత్తి అవుతున్నసాండ్‌ను పునః వినియోగించుకొనేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఎంసాండ్ ద్వారా ఉత్పత్తి అవుతున్న సాండ్‌ను ల్యాబ్ ద్వారా పరీక్షించాలని, ప్రతీ రోజూ ఉత్పత్తి కెపాసిటీని పెంచాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ, ఏజంట్ వన్ గ్రూప్ బానోతు సైదులు, ఏరియా సర్వే అధికారి ప్రభాకర్, మెనేజర్ సుధీర్ జక్కుల, ఇతర అధికారులున్నారు.

## వకీలుపల్లి గనిని సందర్శించిన జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 పరిధిలో వకీలుపల్లి గనిని ఏరియా జిఎం ఎ.మనోహర్ మంగళవారం సందర్శించారు. గని పని స్థలాలను ముందుగా సర్వే మ్యాఫ ద్వారా పరిశీలించి, ఎల్‌హెచ్‌డి, కంటిన్యూస్ మైనర్ ఉత్పత్తిని, సాండ్ స్టవ్వింగ్ పూర్తి చేసి డిప్లరింగ్ అనుమతులు తర్వగా పొందేల కృషి చేయాలని ఆదేశించారు. గనిలోకిదిగి 4వ సీమ్ డిస్ట్రిక్ట్‌లోని పని స్థలాలనుతనిఖీ చేసి రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకతను సాధించాలని అన్నారు. వారి వెంట గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గని మెనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సర్వే అధికారి అఫ్సర్ పాషా తదితరులున్నారు.



## మృతి చెందిన పలువురి కుటుంబాలకు
# ఎమ్మెల్యే దాసరి పరామర్శ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం గోపరపల్లి, కొలనూర్ గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పరామర్శించారు. గోపరపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పిఏసిఎస్ డైరెక్టర్ బోయిని తిరుపతి యాదవ్ గుండెపోటుతో సోమవారం మరణించగా వారి కుటుంబాన్ని, కొలనూర్ గ్రామానికి చెందిన ఓదెల మండల ఆంధ్రప్రభ రిపోర్టర్ ముత్యాల నర్సయ్య తల్లి సుగుణమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, సర్పంచులు కర్క మల్లారెడ్డి, గుండేటి మధు, ఎంపిటిసి లావణ్య - నారాయణ రెడ్డి, రైతు బంధు జిల్లా డైరెక్టర్ బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్, బండారి ఐలయ్య, రవీందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, తోట చందు, సమ్మయ్య, దివాకర్, శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, సాతురి రవి, రాజేశం, పోతర్ల శ్రీనివాస్, ఓదెల బాలు, టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## నూతన ప్లారమెంట్ భవనానికి
# అంబేద్కర్ పేరు పెట్టాలి

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ప్రపంచంలోనే అత్యున్నత ప్రజాస్వామ్య దైశమైన భారత దేశానికి రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును నూతన పార్లమెంట్ భవనానికి పెట్టాలని కోరుట్ల ఎమ్మెల్యే, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని టిఆర్ఎస్ కార్యాలయంలో ప్రజాసంఘాల జెఎసి, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు పెట భాస్కర్‌ల ఆధ్వర్యంలో నియోజకవర్గ, జిల్లా నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని ఈనెల 28,29న ఏర్పాటు చేసిన ఛలో ఢిల్లీ మహాధర్నా కరపత్రాలను సంఘ నాయకులతో కలసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ జెఎసి జిల్లా అధ్యక్షుడు బోనగిరి మల్లారెడ్డి, టిఎవైఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్, నాయకులు ఎర్ర రమేష్, సుతారి రాజేంధర్, మ్యాకల శివ, తెడ్డు బాలరాజు, పెద్దిరెడ్డి లక్ష్మణ్, బాబు, రాజేంధర్, దాము, సురేష్, బంగారు రాజేష్, సతీస్, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



గత వారం రోజుల నుంచి అనారోగ్యంతో బాధ పడుతున్న ముత్తారం మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గాదం శ్రీనివాస్‌ను మంగళవారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, వెల్మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బండ రాజిరెడ్డి తదితరులున్నారు.

# సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్ తెలంగాణ

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణ నిలుస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ పట్టణ పరిధిలోని 15, 18, 19వ డివిజన్‌లో 14 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్‌లను లబ్ధిదారుల ఇండ్లకు ఎమ్మెల్యే చందర్ స్వయంగా వెళ్లి సిఎం కెసిఆర్ చిత్ర పటంతో కలిపి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కళ్లల్లో ఆనందం నింపడమేలక్ష్యంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సిఎం కెసిఆర్ దేశంలో అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నారని అన్నారు. ఇక్కడి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు, రైతుల కోసం సిఎం కెసిఆర్ చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితు లయ్యే దేశ ప్రజలు సిఎం కెసిఆర్ ప్రధాని కావాలని కోరుకుంటు న్నారని అన్నారు. సిఎం కెసిఆర్ దేశ రాజ కీయాల్లో సైతం రాణించా లని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తాళ్ల అమృతమ్మ, సాగంటి శంకర్, శంకర్ నాయక్, బాదె అంజలి దేవి, నాయకులు మేడి సదయ్య, గౌస్ పాషా, విజయ, చంద్రశేఖర్, సంధ్యారెడ్డి తదితరులున్నారు.

# ఉద్యోగాల సాధనే యువత లక్ష్యం కావాలి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఉద్యోగాల సాధనే యువతీ, యువకుల లక్ష్యం కావాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. కానిస్టేబుల్, ఎస్ఐ మొదటి రాత పరీక్షలో అర్హత సాధించిన యువతీ, యువకులను ఆయన అభినందించారు. మంగళవారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈవెంట్ శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఉన్నతంగా ఎదగవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ సిఐలు రమేష్‌బాబు, ప్రసాద్ రావు, నాయకులు జెవి రాజు, మెతుకు దేవరాజ్, దేవీ లక్ష్మినర్సయ్య, అబ్బ రమేష్ తదితరులున్నారు.


**ముస్లిం మహిళలకు స్వయం ఉపాధి కల్పనకే కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు...**

రామగుండం నియోజక వర్గంలోని ముస్లిం మహిళలకు స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా విజయమ్మ ఫౌండే షన్ ద్వారా 20 కుట్టు మిషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తు న్నట్లు ఎమ్మెల్యే చందర్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని 8, 40వ డివిజన్లలో శనివారం విజ యమ్మ ఫౌండేషన్ వారి మహిళా సాధికార కేంద్రం ఉచిత కుట్టు మిషన్ సెంటర్‌ను రామ గుండం కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను ప్రారంభించారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచు కోవాలని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎడెల్లి శ్యాం, సభ్యులు సిద్ధు, మహిళలున్నారు.

## ఐకెపి ద్వారా వరి ధాన్యం
# కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**- ప్రారంభించిన ఎమ్మెల్యే**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, సర్పంచ్ ఆడేపు వెంకటేశం, ఎంపిటిసి తోట శ్రీనివాస్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సంపత్, మాజీ సర్పంచ్ రామస్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమురయ్య, రాజిరెడ్డి, నాయకులు తాడిశెట్టి శ్రీకాంత్, బొడ్డు చంద్రయ్య, శంకరయ్య, రమేష్, మోహన్, బాబు, రైతులు, పాలక వర్గం, తెరాసా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## రాహుల్ గాంధీ నాయకత్వంలో అధికారంలోకి కాంగ్రెస్

**- మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

ముత్తారం, ప్రభాతవార్త.



కాంగ్రెస్ యువ నాయ కులు రాహుల్ గాంధీ నాయకత్వంలో రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. భారత్ జోడో యాత్ర తెలంగాణలో ముగించుకొని మహారాష్ట్రలోకి వెళ్తున్న సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పెద్దలు రాహుల్ గాంధీని కలిశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలనలోపూర్తిగా విఫలం చెందాయని, కేంద్రంలోని మోడీ సర్కారు ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, నేనేం తక్కువ కాదన్నట్లు ఇటు కెసిఆర్ సర్కారు కూడా మోడీ తరహాలోనే పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజలు వీరి పాలనపై విసిగి వేసారిపోయారని అన్నారు. కాంగ్రెస్‌తోనే జనరంజకమైన పాలన సాధ్యమని, భారత్ జోడో యాత్రతో రానున్న రోజుల్లో కాంగ్రెస్ అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు.

## గొల్లపల్లిలో ఘనంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,గొల్లపల్లి గ్రామ సర్పంచ్ నిశాంత్‌రెడ్డి హాజరై కేక్‌కట్ చేసి రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిబిరాజ్‌పల్లి గ్రామ సర్పంచ్ సత్యనారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిర్ర దిలీప్,



గంగాధర్ ,రమేష్,నక్క విజయ్,మహాంకాళీ సురేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నేరెళ్ల మహేష్, యూత్ కాంగ్రెస్ నాయ కులు నల్ల విక్రమ్‌రెడ్డి, రామడుగు తిరుపతి,సురేంధర్,తిరుపతి,మారం కుమార్,జాలిగం నరేష్,దూడ నరేష్,ఆవుల ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు

# మూడు గ్రామాల్లో బస్తీ సంపర్క్ అభియాన్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండలంలోని గొల్లపల్లి నేదునూరు మొగిలిపాలెం గ్రామాల్లో బిజెపి దళిత మోర్చా ఆధ్వర్యంలో బస్తీ సంపర్క్ అభియాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. దళిత మోర్చా మండల అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా సంపర్క్ అభియాన్ కో కన్వీనర్ జాడి బాల్ రెడ్డి హాజరై ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేశారు. దళిత కుటుంబాల్లో మమేకమై నరేంద్ర మోదీ అందిస్తున్న పథకాలను వివరించారు. కరోనా వ్యాక్సినేషన్ రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల మందికి ఉచితంగా పంపిణీ చేసిన ఘనత నరేంద్ర మోదీకి దక్కిందన్నారు. ఉపాధీ హామీ పథకంలో కూలీలకు నేరుగా వారి ఖాతాల్లో డబ్బులను జమ చేస్తున్నారని తెలిపారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా పది సంవత్సరాల లోపు బాలికలకు తపాల కార్యాలయంలో వెయ్యి రూపాయల నుంచి 1.50 లక్షలు జమ చేసుకోవచ్చని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో దళిత కుటుంబాల యువకులు, మేధావులు పాల్గొన్నారని, దళితులను మూడు ఎకరాలు ఇస్తానన్న సిఎం కేసీఆర్ హామీ నెరవేర్చలేదని తెలిపారు. దళిత బంధు పథకం రాష్ట్రంలోని దళిత కుటుంబాలకు 10 లక్షలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దళిత కుటుంబాలలో ఏ ఒక్కరికి కూడా ఉద్యోగాలు రాలేదన్నారు. కానీ సిఎం కేసీఆర్ కుటుంబంలో ఉద్యమంలో పాల్గొనని నాయకులకు మాత్రం ఉద్యోగాలు కల్పించడంలో సిఎం కేసీఆర్ సక్సెస్ అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు జానపట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, గొల్లపల్లి వార్డు సభ్యులు బండి స్వామి, వేల్పుల మల్లేశం, ఓబిసి మోర్చా కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ గౌడ్, కొత్తపల్లి మండల ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి బండారి శ్రావణ్ కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కవ్వంపల్లి ... ఖబర్దార్...!!!

### -- పార్టీ కోసం కులాల మధ్య చిచ్చుపెట్టొద్దు
### -- దళిత సంఘాల నాయకులు హెచ్చరిక

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ కులాలు రెచ్చగొట్టే విధంగా ఒకే కులానికి సంబంధించిన కొందరు వ్యక్తులకు వాట్సాప్ గ్రూప్‌లో మెసేజ్ పెడుతున్నారని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ మేరకు మండల కేంద్రంలో మంగళవారం మాట్లాడుతూ.... కులాలను రెచ్చగొట్టే విధంగా ఇంకోసారి మేసేజ్‌లు పెడితే మానకొండూరులో తిరగనివ్వమని హెచ్చరించారు. దళిత జాతిలో పుట్టి రిజర్వేషన్లు అనుభవిస్తూ డాక్టర్‌గా కొనసాగుతున్న కవ్వంపల్లి పార్టీకి కొమ్ము కాయడానికి దళిత జాతి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడం సరికాదన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టి లబ్ది పొందాలనుకుంటే రానున్న రోజుల్లో దళితులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో దళిత సంఘాల నాయకులు బోయిని కొమురయ్య, జిల్లా ఎస్సి, ఎస్టి సర్పంచుల ఫోరం అధ్యక్షులు, మన్నెంపల్లి సర్పంచ్ మేడి అంజయ్య, వంతడుపుల సంపత్, ఎలుక ఆంజనేయులు, మాతంగి లక్ష్మణ్, శంకర్, ఉమారాణి, వినోద్, కవ్వంపల్లి పద్మ, కనకం కొమురయ్య, కుంబాల లత, దుర్గం శ్రీనివాస్, పారునంది జలపతి, ఖమ్మం కృష్ణ, దుర్గం అశోక్, కొయ్యడ మురళి, శ్రీనివాస్, ఎల్కపల్లి లక్ష్మణ్, రవీందర్, వంశీ, సముద్రాల మల్లేష్, తిరుపతి, కామేర ప్రభాకర్, అశోక్, దుర్గం శ్రీనివాస్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను తిమ్మాపూర్ మండల అధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమణా రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎల్కపల్లి సంపత్, పోలంపల్లి ఎంపిటిసి బండారి రమేష్, మండల అను బంధ సంఘాల అధ్యక్షులు చెన్నబోయిన రవి, మహమ్మద్ గౌస్ పాషా, బుర్ర అజయ్, మండల నాయకులు గోపు మల్లారెడ్డి, దన్నమనేని లింగా రావు, గుంటి శ్రీనివాస్, శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, ఆశిక్ పాషా, నాంపల్లి అంజయ్య, సంపత్, అనిల్ రెడ్డి, సాగర్, శ్రీనివాస్, మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు నర్సయ్య, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, శ్రీనివాస్, పవన్, సంపత్, రాజు, అశోక్, తిరుపతి, కొండల రావు, సంపత్, శ్రీకాంత్, అనిల్, మహేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# మానవత్వానికి కేరాఫ్ అడ్రస్

### -- గండ్రపల్లి అభిమాన సంఘం
### -- అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

జమ్మికుంట, ప్రభాత వార్త:

గండ్రపల్లి అభిమాన సంఘం ప్రధాన కార్యదర్శి ఒర్సు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మేదరివాడలో దీపావళి పండుగ రోజున తెల్లవారు జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇండ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న గండ్రపల్లి అభిమాన సంఘం వారు దగ్ధమైన ఇళ్లను పరిశీలించారు. తక్షణ సాయం కింద బాధితులైన మొలుగూరి మధునమ్మ, వీణవంక రమ ఒక్కొక్కరికి 2వేల రూపాయల చొప్పున 4 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మంగళవారం రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కిలోల చొప్పున ఇద్దరికి కలిపి 50 కిలోల బియ్యాన్ని అందజేసి గండ్రపల్లి అభిమాన సంఘం మరోసారి మానవత్వాన్ని చాటుకుంది. ఈ సందర్భంగా అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్ మాట్లాడుతూ... పేద ప్రజలకు ఎక్కడ ఆపద వచ్చిన తమ సంఘం ఎల్లవేళలా ముందుండి సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. అనంతరం దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్, గండ్రపల్లి అభిమాన సంఘం అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్, ప్రధాన కార్యదర్శి ఒర్సు ప్రవీణ్ కుమార్ కమిటీ సభ్యులను శాలువా కప్పి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో దినేష్, పటేల్, అనిల్ పాల్గొన్నారు.



# ఘనంగా పిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు మంగళవారం వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యనిర్వాహక అధ్యక్షులు హుస్సేన్, సీనియర్ నేతలు గంగాడి రాజిరెడ్డి, మధుకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, సుకాసి యాదగిరి, ఒడ్డేపల్లి కొమురయ్య, జయపాల్ రెడ్డి, కోమల్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మల్యాలలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మల్యాలలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సోనియా గుడి వద్ద జన్మదిన వేడుకలను కేక్‌ను కత్తిరించి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దారం ఆదిరెడ్డి, మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, నాయకులు భోగ రాజలింగం, లక్ష్మణ్, మురళి, ఇమామ్, గంగాధర్, అంకం భాస్కర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న చంచల్ గూడ జైల్ సూపరిండెంట్

జమ్మికుంట, ప్రభాత వార్త:

అగ్ని ప్రమాద బాధితులకు మానవత్వంతో పెద్ద మనసుతో చంచల్ గూడ జైల్ సూపరిండెంట్ నవాబ్, శివ కుమార్ గౌడ్ ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. గత నెల 27న ఉదయం 2 గంటల



ప్రాంతంలో జమ్మికుంట మేదరివాడకు చెందిన వీణవంక రమ, శివకు చెందిన ఇల్లు పూర్తిగా షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించగా కట్టుబట్టలతో నడి రోడ్డు మీద ఉండగా ఈ సంఘటన గురించి శివ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్ళగా తక్షణమే సహాయం కింద రూ. 10వేలు మంగళవారం నవాబ్, శివ కుమార్ గౌడ్ పంపించారు. డబ్బులను శివ కుమార్ కుటుంబానికి సట్ల సునీల్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సట్ల సునీల్ గౌడ్, గండికోట సమ్మయ్య, తిరుపతి, శ్రీనివాస్, గట్టు రాకేష్, గట్టు శ్రీకాంత్, బన్ని, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# కేతిరెడ్డి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా దుప్పట్లు పంపిణీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన



వారోత్సవాలలో సందర్భంగా 6వ రోజున మంగళవారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అల్లుఅర్జున్ యువత జిల్లా అధ్యక్షులు తమ్మిని అంజి యాదవ్ ఆధ్వర్యంలో నిరాశ్రయుల ఆశ్రమం కేంద్రంలోని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదవ సంఘం ఉపాధ్యక్షులు తమ్మనవేని ఓదెలు మాట్లాడుతూ... దేవన్న నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, ముందు ముందు పెద్ద స్థాయిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, అనిల్, శ్రీనివాస్, రాజు, హరీష్, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కట్ట ఐలయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా, సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకుని పార్థీవ దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం దహన సంస్కారాలకు రూ. 2వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇట్టవేన రాజయ్య, వార్డు సభ్యులు చింతల రాజయ్య, మాడ రవీందర్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్‌కు సన్మానం

తచందుర్తి, ప్రభాతవార్త :

వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొజ్జ మల్లేశంను తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నియమించగా మల్లేశంను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మల్లేశంకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి నాగం కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం రాజకీయ పరిస్థితులపై సోషల్ మీడియా అనేది కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పార్టీ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడం కోసం తమవంతు పాత్ర పోషిస్తుందన్నారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొజ్జ మలే ్లశం మాట్లాడుతూ నాపై నమ్మకంతో కోఆర్డినేటర్‌గా నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేందుకు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ మ్యాకల గణేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, నాయకులు పులి సత్యంగౌడ్, సంటి దాసు, అంచ రామ్‌చంద్రారెడ్డి, దారం చంద్రం, ఐటి సెల్ అధ్యక్షులు అవారి రమేష్, సంకోజీ హరీష్, పెంట శ్రీకాంత్, గుంటుక అనిల్, ఎదురుగట్ల సన్ని, రాము, ప్రకాష్‌రావు, ఉలిసే ఆంజనేయులు, నలుమాసు రవీందర్‌రెడ్డి, చిర్రం నరేష్, మహేందర్, పిల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కేటిఆర్ ఆశీర్వదిస్తే... సెస్ ఎన్నికల బరిలో నిలబడతా...

**- కేటిఆర్ దీవెనలతో సెస్ చైర్మన్‌గా చేయాలని ఉంది...**

**- టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిక్కాల రామారావు**

తంగళపల్లి, ప్రభాతవార్త :

మంత్రి కేటిఆర్ ఆశీర్వదిస్తే, సెస్ ఎన్నికల బరిలో నిలబడతా, కేటిఆర్ దీవెనలతో సెస్ చైర్మన్‌గా చేయాలని ఉంది అని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిక్కాల రామారావు తంగళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిక్కాల రామారావు మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ అండతో, ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ప్రజాక్షేత్రంలో మీ బిడ్డగా సేవ చేస్తానని పేర్కొన్నారు. మండల ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పెద్దూరి తిరుపతి, జంగిటి అంజయ్య, బల్లెపు సిద్దన్న, ఆత్మకూరి చంటి యాదవ్, నూలుగొండ శ్రీనివాస్, బండి జగన్, రెడ్డి పర్శరాములు, అనిల్‌గౌడ్, సాయి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## టిఆర్ఎస్ ముత్తారం గ్రామ మహిళా కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.

పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో ముత్తారం తెరాసా మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప ఆధ్వర్యంలో ముత్తారం మండల వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు సమక్షంలో టిఆర్ఎస్ ముత్తారం గ్రామ మహిళా కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కలవేన సరోజన, ఉపాధ్యక్షురాలిగా పెయ్యల శారద, ప్రధాన కార్యదర్శిగా మర్రి శ్రీలత, సంయుక్త కార్యదర్శిగా ఇనుముల రాజేశ్వరీ, ప్రచార కార్యదర్శిగా ఎండి.వలీమా, కోశాధికారిగా అల్లం నిర్మల, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన వారికి నియామకపు ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో తెరాసా గ్రామ అధ్యక్షులు అలువోజు రవీందర్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు చల్ల సమ్మయ్య, ముత్తారం



మండల అధికార ప్రతినిధి బేద సంపత్, బిసి సెల్ అధ్యక్షులు అనుము చంద్రయ్య, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహకరించిన వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఎల్‌కె అద్వాని 95వ జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపి వ్యవస్థాపక సభ్యులు, జాతీయ మాజీ అధ్యక్షులు, మాజీ ఉప ప్రధాని లాల్ క్రిష్ణ అద్వాని 95వ జన్మదిన వేడుకలను గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెపి నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసీ స్వీట్లు పంపిణీ చేశారు. అద్వాని నాయకత్వంలో బిజెపి ఎంతో బలపడిందని, పార్లమెంట్‌లో రెండు బిజెపి సీట్ల నుంచి 1998, 1999లో వారు అధ్యక్షులుగా ఉన్న సమయంలో 200 సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అటల్ బిహారీ వాజ్‌పేయిని ప్రధాని చేయడంలో ఎల్‌కె అధ్వాని కృషి చేశారని అన్నారు. బిజెపి సీనియర్ నాయకుడు మామిడి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శులు మహావాది రామన్న, మూకిరి రాజు, నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, దిగుట్ల లింగయ్య, రాచకొండ కోటేశ్వర్లు, మామిడి సంపత్, గోపగోని నవీన్ గౌడ్, అద్దూరి రాజేష్, మహేష్, కొమ్ము శ్రీనివాస్, జనగామ సాగర్, నర్సింగ్ దొర తదితరులున్నారు.



## శారీరక దారుఢ్య ఉచిత శిక్షణ ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని సింగరేణి ఉద్యోగుల, మాజీ ఉద్యోగుల పిల్లలకు, స్థానిక భూనిర్వాసిత, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతీ, యువకులకు పోలీస్ నియామక ఉద్యోగాలు సాధించేందుకు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శారీరక దారుఢ్య శిక్షణ ప్రారంభించనున్నట్లు ఏరియా జిఎం ఎ.మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్షల్లో అర్హత సాధించిన వారికి అనుభవజ్ఞులైన శిక్షకులచే శారీరక దారుఢ్యం కోసం డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియం యైటింక్లయిన్‌కాలనీలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని అర్హత సాధించిన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని ఏరియా నుంచి ఎక్కువ మంది ఉద్యోగాలు సాధించాలని ఆకాక్షించారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని ఇందిరాచౌక్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షులు సామ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, తర్రె లింగం, ఎర్రం గంగనర్సయ్య, ధర్న మల్లేశం, గడ్డం స్వామి, ఎండీ సాధుల్ల, అట్టెపెల్లి మల్లేశం, సామ నారాయణ, భూమారెడ్డి, గంగ తిరుపతి, మల్లారెడ్డి, గంధం మనోజ్, ఎర్రం అరవింద్, బొల్లి దేవేందర్, గంగారెడ్డి, చింటు, సత్యనాయక్, లింబా నాయక్, రాజు నాయక్, రతనం శేఖర్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



## కేటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

జమ్మికుంట, ప్రభాత వార్త:

మునుగోడు నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టిఆర్ఎస్వీ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో మంగళవారం ప్రగతి భవన్‌లో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటిఆర్‌ని టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ టిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎమ్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ రావు, హరిబాబు, టిఆర్ఎస్వీ రాష్ట్ర కమిటి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీపీసీలో కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 12న ఆర్ఎఫ్‌సిఎల్ జాతికి అంకితం చేయడానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ రానున్న సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించడానికి మంగళవారం రాత్రి రామగుండం ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్‌షిప్ గెస్ట్‌హౌస్‌కు చేరుకున్న కేంద్ర ఎరువుల, రసాయనాల శాఖ సహాయ మంత్రి భగవంత్ ఖూబాకు ఆర్ఎఫ్‌సిఎల్ సీఈవో అలోక్ సింఘాల్, ఎన్టీపీసీ సిజిఎ సునీల్ కుమార్, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, ఆర్ఎఫ్‌సిఎల్ జిఎం జా ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్, ఉన్నత అధికారులుతదితరులున్నారు.



## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల కేంద్రంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం చివరి రోజు కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కాగడాలతో స్వామివారికి దీపారాధన జ్వాలా మకర తోరణం కాగడారతి లక్ష పుష్పోత్సవం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసంలో చివరి రోజు ఆలయం ముందర శంకు చక్రాన్ని ఓం లింగాన్ని, నాగమ్మను దీపాలతో చేసి భక్తులకు సరికొత్త అనుభూతిని అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కల్లెం కరుణాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు మంతెన శ్రీకాంత్, వీడీసీ చైర్మన్ ఆసమ్ రవి, ఆలయ పూజారి కల్యాణ్ కుమార్ భక్తులు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని వడూర్ గ్రామంలో స్వామి (21) అనే యువకుడు ఉరేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వడూర్ గ్రామానికి చెందిన స్వామి తల్లిదండ్రులు చిన్నప్పుడే మృతి చెందారు. దీంతో స్వామి ఆటో నడపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే స్వామి ఒంటరితనంతో మనస్తాపం చెంది ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

బోథ్, ప్రభాతవార్త:

మండలంలోని పట్నాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులతో న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో మెగా ర్యాలీ



నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ బార్ అసోసియేషన్ సెక్రటరీ పంద్రం శంకర్ మాట్లాడుతూ ఈనెల 12వ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం బోథ్ కోర్టులో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంద్రం సుగుణ, ఉప సర్పంచ్ తొడసం కైలాస్, వార్డెన్ మాడవి లాల్ దేవ్, వార్డు మెంబర్ ఆత్రం మోహన్, మాజీ సర్పంచ్ తొడసం గోపాల్, అడెం పొల్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తా

### -ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి

సిరికొండ, ప్రభాతవార్త:



మండలంలోని రిమ్మ గ్రామంలో ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి పర్యటించారు. ఈసందర్భంగా ఆయన గిరిజన హాస్టల్‌ను పరిశీలించారు. హాస్టల్‌లోని ఉన్న వంట గదులను, మరుగుదొడ్లను, విద్యార్థుల మెను పరిశీలించారు. ఎలా చదువుతున్నారు అని ఏమైనా సమస్యలు ఉన్నాయా మీకు అని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. కిచెన్ గార్డెన్‌లోని కూరగాయల పంటను పరిశీలించారు. ఇంకా అనేక కూరగాయలను వండించాలని సూచించారు. గ్రామంలో ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమృత్‌రావు, ఎంపీడీఓ సురేష్, తుడుందెబ్బ నాయకులు, గిరిజనులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూలాజీ బాబా జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రస్తుత సమాజంలో టెన్షన్‌తో కూడిన జీవనాన్ని గడుపుతున్న మనకు ప్రశాంతత కోసం ధ్యానం, యోగ ఎంతో అవసరమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని భీంసరి గ్రామంలో నూతనంగా నిర్మించిన సద్గురు పూలాజీ బాబా ధ్యాన మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజయ్యారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఇతర అతిథులకు గ్రామస్తులు డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా పూలాజీ బాబా 95వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ధ్యాన మందిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, సర్పంచ్ మయూరి చంద్ర, ఎంపీపీ గంద్రత్ రమేశ్, జైనథ్ ఎంపీపీ గోవర్ధన్, భీంసరి ఎంపీటీసీ బిక్కీ గంగాధర్, నాయకులు వెంకట్‌రెడ్డి, పురుషోత్తం, పూలాజీ బాబా సిద్దేశ్వర్ సంస్థన్ ప్రతినిధులు కేశవ్, రాములు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ చలాన్ల నుంచి జర్నలిస్టులకు మినహాయించాలి

### - జిల్లా ఎస్పీకి టీడబ్ల్యూజేఎఫ్ వినతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



నిత్యం వార్తల సేకరణలో భాగంగా వాహనాలపై ప్రయాణించే జర్నలిస్టులకు ట్రాఫిక్ చాలాన్ల నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేడపట్ల సురేష్, షేక్ మోయిజ్‌లు కోరారు. మంగళవారం జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా వివిధ ప్రాంతాలకు వెళ్తున్న జర్నలిస్టులకు పోలీసులు చలాన్లు విధిస్తున్నారని తెలిపారు. వాటిని చెల్లించే ఆర్థిక స్తోమత లేక జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టులు ఏర సుధాకర్, ఆవునూరి దత్తాత్రి, పడిగెల రాజేశ్, వినోద్, అస్మత్, రోహిత్, నీలేష్, బండారి సుభాష్, గాజరి శ్రీకాంత్, లాయర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో ఎక్స్‌ని విజయవంతం చేయాలి

బోథ్, ప్రభాతవార్త:



ఈనెల 18,19,20 హైదరాబాద్ ఎల్‌బీనగర్‌లో జరిగే ఫొటో ఎక్స్పోని విజయవంతం చేయాలని బోథ్ మండల ఫొటోగ్రాఫర్ అధ్యక్షుడు కడేర్గుల గణేష్ అన్నారు. మంగళవారం బోథ్ పోలీసు స్టేషన్‌లో బోథ్ ఎస్సై రవీందర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఫొటోగ్రఫర్స్ మండల అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఫొటోగ్రాఫర్ ఈ ఎక్స్పోలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. దీని ద్వారా ఫొటోగ్రాఫర్ వృత్తి నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు., ఈకార్యక్రమంలో గౌరవాధ్యక్షులు జుకంటి సదాశివ్, అధ్యక్షుడు కడెర్గుల గణేస్, ఉపాధ్యక్షులు శ్రీ రామ్ విజయ్, కోశాధికారి నోముల కుషాల్‌రెడ్డి, సభ్యులు బుస లక్ష్మణ్, నాంపల్లి మధు, మహేందర్, దేవేందర్, రవీందర్, అడెపు నరేష్, బిక్క లక్ష్మణ్, ప్రసాద్, రాజశేఖర్, వరప్రసాద్, నితీష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

జైనథ్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని ఆనంద్‌పూర్ గ్రామంలోని కోడిచెర్ల గంగమ్మ టీఆర్ఎస్ కార్యకర్త ఈనెల 5వ తేదీన మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జోగురామన్న, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పురుషోత్తం యాదవ్, మాజీ ఎంపీపీ చంద్రయ్య,, టీఆర్ఎస్ జైనథ్ యూత్ ప్రెసిడెంట్ ప్రశాంత్, నాయకులు దశరథరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ నాయకత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం

బోథ్, ప్రభాతవార్త:



రానున్న సాధారణ ఎన్నికలలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని జిల్లా అధికార ప్రతినిధి పనుల చంటి ఆశాభావం వ్యక్తం చేశారు. బోథ్ మండల కేంద్రంలో జరిగిన రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు సీట్లు తినిపించుకొని ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్య పడొద్దని బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలంగా తీసుకోవడానికి కార్యకర్తలు మరింత కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోథ్ మండల అధ్యక్షులు కుర్మే మహేందర్, బోథ్ పట్టణ అధ్యక్షులు సల్ల రవి, బోథ్ మండల అధికార ప్రతినిధి, అబ్రర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేశ్ బత్తుల, బోథ్ మండల మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ రైముద్దిన్, సీనియర్ నాయకులు శేఖర్, గంగారెడ్డి పాల్గొన్నారు.

## బిఎస్ఎఫ్‌గా ఉద్యోగం సాధించిన బెల్లంపల్లి సీఓఈ విద్యార్థి

బెల్లంపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బెల్లంపల్లిలో గత విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న సూర్యవంశం శివప్ర సాద్ బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించాడు. ఎస్ఎస్‌సి 2021 ఫలితాల్లో సాధించి నట్లు ప్రిన్సిపల్ అయినాల సైదులు తెలిపారు. డిసెంబర్‌లో జరిగిన రాతపరీక్షలో ఈవెంట్స్‌కు ఎంపిక అయ్యాడు. శరీరధారుద్య పరీక్షలకు హాజరయ్యాడు. మూడు దఫాలుగా జరిగిన ఎంపిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన శివప్రసాద్ బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ జున్ని గ్రామానికి చెందిన, సూర్యవంశి రేఖ రోహిదాస్ కొడుకు పట్టుదలతో తన కలను నెరవేర్చుకున్నాడు. గురుకులంలో ప్రత్యేకంగా అభినందించారు.

## ఎన్‌ఈపి నూతన జాతీయ విద్యావిధానాన్ని ఉపసంహరించుకోవాలి

### ... టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శాంతికుమారి

కాగజ్‌నగర్,(ప్రభాతవార్త) :

కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్‌టీ మేనేజ్‌మెంట్ హాస్టల్‌లో మంగళవారం భారతీయ విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కుమ్రం భీం కమిటి ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 17వ అఖిల భారత మహా సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శాంతికుమారి, ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కోట శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం విద్యారంగంలో అసమానతలు పెంచుతుందన్నారు. ముఖ్యంగా ఈ విద్యా విధానం అమలైతే మహిళలకి మొత్తంగా విద్య దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. విద్యా వ్యవస్థను పూర్తిగా కార్పొరేట్‌లకు కట్టబెట్టి పేద వారికి విద్య అందని ద్రాక్షగా మారుస్తున్నారని అన్నారు. మహిళలు ఇప్పుడిప్పుడే అన్ని రంగాలలో ముందుకు వస్తున్నారని కాని ఇటు వంటి కుట్రపూరితమైన నూతన విద్యావిధానం తీసుకురావడం వలన మహిళలు ఇంకా వెనుకబడే అవకాశం ఉందన్నారు. అదే విధంగా విద్యార్థులకి మహిళల హక్కుల కోసం , మహిళలపైన జరుగుతున్న అఘాయిత్యాల కోసం మనమందరం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. డిసెంబర్ 13 నుండి 16వ తేదీ వరకు జరిగే ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు తుమ్మిడె భీమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మీసారి చిరంజీవి, జిల్లా సహాయ కార్యదర్శి సాయికుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## గన్‌మిస్‌ఫైర్ అయ్యి తీవ్ర గాయాలపాలైన సెంట్రీ డ్యూటీ కానిస్టేబుల్

### -ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

ఆసిఫాబాద్ (ప్రభాతవార్త):

కొమురంభీం జిల్లా కౌటాల పోలీస్ స్టేషన్‌లో సెంట్రీ డ్యూటీలో ఉన్న రజనీ కుమార్ గన్ మిస్ ఫైర్ కావడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రజనీకుమార్ మృతి చెందినట్లుగా పోలీసులు ప్రకటించారు. 2020 బ్యాచ్‌కు చెందిన రజనీకుమార్ కౌటాల పోలీస్ స్టేషన్‌లో సెంట్రీగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గన్ మిస్ ఫైర్ కావడానికి గల కారణాలపై పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఈ తరహా ప్రమాదాలు జరిగాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో గన్ మిస్ ఫైర్ అయి హెడ్ కానిస్టేబుల్ సంతోష్ మృతి చెందిన విషయం మరువకే ముందే ఈ సంఘటన జరగడం విచారకరం. నైట్ డ్యూటీలో ఉన్న ఆయన ఆయుధాలను పరిశీలిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన ఈ ఏడాది ఫిబ్రవరి 12న జరిగింది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి సబ్ జైలులో గన్ మిస్ ఫైర్ అయ్యి ఏఆర్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ మృతి చెందాడు. విధులు ముగించుకొని మరో కానిస్టేబుల్‌కు బాధ్యత అప్పగిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన 2021 మే 8వ తేదీన చోటు చేసుకుంది. కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాని పోలీస్ స్టేషన్‌లో తుపాకీని శుభ్రం చేస్తున్న సమయంలో గన్ మిస్ ఫైర్ అయింది. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందాడు. 2020 ఫిబ్రవరి 22న ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2021 ఏప్రిల్ 12న గన్ మిస్ ఫైర్‌తో వివాహిత మృతి చెందింది. ఏపీలో ఏపీఎస్పీ స్థాయి అధికారి అనంతపురం పర్యటనకు వెళ్తూ తన తుపాకీని హోంగార్డు వద్ద భద్రపరిచాడు. తుపాకీని ఇంట్లో దాచిపెట్టాడు. హోంగార్డు ఈ తుపాకీని భార్యకు చూపిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని అతని భార్య మృతి చెందింది.



## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

### - జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మంచిర్యాల, ప్రభాతవార్త :

జిల్లాలో సరైన అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గోదావరి నది నుండి సరైన అనుమతులు రశీదులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యల నిమిత్తం అందజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని 8, 12 నెంబర్లు గల చౌకధరల దుకాణాలను సందర్శించి స్టాక్ రిజిష్టర్, బియ్యం పంపిణీ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలకు రేషన్‌కార్డు కలిగినవారికి అందిస్తున్న బియ్యం, సరుకులను పంపిణీ చేయాలని, సురుకుల వివరాలను బోర్డులో ఉంచాలని ఆదేశించారు. వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అందించే సరుకులు లబ్దిదారులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని, డి.డి. చెల్లించి జాప్యం లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజన్న మండల అధికారి వేణు, మంచిర్యాల తహశీల్దార్ రాజేశ్వర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టు తీర్పు సరైనది కాదు

### వ్యతిరేకిస్తున్న తెలంగాణ మాల మహానాడు ఎస్సీ రిజర్వేషన్ 30% శాతానికి పెంచాలి - ఉద్యమాలు చేయాలిన పిలుపు

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

ఈ రోజు బెల్లంపల్లి పట్టణం తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దళితరత్న కాసర్ల యాదగిరి రాష్ట్ర ఉపాధ్యక్షులు సబ్బాని రాజనర్సు మాట్లాడుతూ... ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పును ఇవ్వడం చాలా బాధాకరం, ఈ దేశంలో కులవివక్ష అంటరాని నోచకోని వర్గాలకు కుల ప్రాతిపదికన డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు కల్పిస్తే, అగ్రవర్ణాలు సరికొత్త నాటకానికి తెరలేపారు. రిజర్వేషన్లు లేకపోయినా 20% ఉన్నవారు, 40% రిజర్వేషన్ అనుభవిస్తూ ఎత్తుగడలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు అన్యాయం చేయడానికి, కులపరమైన రిజర్వేషన్ ఎత్తివేయడానికి ఇదో కొత్త కుట్రగా భావించక తప్పదు. ఇలాంటి చర్యను సుప్రీం కోర్టు సమర్ధించడం చాలా బాధాకరం, దళిత గిరిజన బహుజనుల హక్కులను హరించడమే. దీన్ని దళిత గిరిజ బహుజనులు ఎదిరించక తప్పదని అన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

కాగజ్‌నగర్‌టౌన్,(ప్రభాతవార్త) :



కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్‌కేర్ ఆసుపత్రిలో మంగళ వారం ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 56 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 25 మందికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్‌లు నిర్వహిస్తా మని నిర్వా హకులు తెలిపారు. అదే విధంగా ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ప్రతీ మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

## ఘనంగా గురునానక్ జయంతి వేడుకలు

కాగజ్‌నగర్‌టౌన్,(ప్రభాతవార్త) :



గురునానక్ 553వ జయంతి సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలోని గురునానక్ మందిరంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు అనంతరం గురునానక్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా బీజేపి నాయకుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం సింధి సంఘం ఆధ్వర్యంలో వృద్ధ మహిళలకు దుప్పట్లు, నగదును అందజేశారు. అదే విధంగా అనాదాశ్రమంలో ఉన్న వారికి భోజన వసతి కల్పించారు.

## గురునానక్ జయంతి సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో సాయిభోజన్

- గర్భిణులకు, బాలింతలకు, రోగులకు అన్నదానం
- బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

బెల్లంపల్లి, ప్రభాతవార్త :



గురునానక్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయిభోజన్ నిర్వహించారు. సింగరేణి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ట్రస్టు దాతల సహకారంతో అన్నదానం చేసినట్లు వ్యవస్థాపకులు తెలిపారు. ప్రతి మంగళవారం అన్నదానం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్మికులు, గర్భిణీలు వినియోగించుకుని కృతజ్ఞతలు తెలిపారు.

**అన్నదానంతో తృప్తిపరుద్దాం...**

ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని ఆదరిద్దాం... అన్నదానంతో తృప్తి పరుద్దామని వ్యవస్థాపకులు పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, కోశాధికారి జక్కం నాగమణి, సభ్యులు కొంక శ్రీనివాస్ సేవకులు ఇగురపు భాస్కర్, ఏనుగు హేమలత, త్రివిద్య, స్రవిద్య, త్రయాక్షర్ డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, మీడియా సిబ్బంది పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్, ప్రభాతవార్త :

దిలావర్‌పూర్ మండలంలోని కాల్వ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం రోజు మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారకు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గత ఏడాది ఒక క్వింటాల్‌కు రూ.1860 ఉండగా, ఈసారి ఒక క్వింటాల్ ఏ గ్రేడ్ వరి రకంకు రూ.2060, బి గ్రేడ్ రకంకు 2040 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతులు పామాయిల్ సాగు చేయాలని సూచించారు. పామాయిల్ పంట సాగు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అక్షర, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ చిలుక రమణ, పిఏసిఎస్ మండల అధ్యక్షుడు రమణరెడ్డి, మండల టీఆర్ఎస్ కన్వీనర్ దేవెంధర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ తిరుమల శ్రీనివాస్, నర్సా రెడ్డి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంపిటిసి



బాబురావు, లక్ష్మినర్సింహస్వామి దేవస్థానం చైర్మెన్ చిన్నయ్య, టీఆర్ఎస్ అధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

ముథోల్, ప్రభాతవార్త :

రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని తెరాస మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్ అన్నారు. మంగళవారం ముథోల్ మండలంలోని వెంకటాపూర్, విట్టోలి, రువ్వి, బ్రాహ్మణ్‌గామ్, అష్ట, చింతకుంట గ్రామాల్లో మండల నాయకులతో కలిసి పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తోందని అందులో భాగంగా కొనుగోలు కేంద్రాలను గ్రామాల్లోనే ఏర్పాటు చేసి రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, సీఈఓ సాయిరెడ్డి, ఆయా గ్రామాల



సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత మనపై ఉంది

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

జన విజ్ఞాన వేదిక ఆదిలాబాద్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ స్టేడియంలో చంద్రగ్రహణంను బిస్కెట్‌లు తింటూ వీక్షించడం జరిగింది. సౌర కుటుంబంలో జరిగే సహజ, ప్రకృతి పరమైన సంఘటనలు ఈ గ్రహణాలు అని కాబట్టి ప్రతీ ఒక్కరూ ఇలాంటి అరుదైన వాటిని పరిశీలించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సి న అవసరం ఉంది. గ్రహణాలు వీక్షించడం వలన ఏదో చెడు జరుగుతుందని, తిరగకూడదని చెప్పడం అవేవి వట్టి అపోహాలని, వాటిని విశ్వసింకూడదని, భయాలు అపోహాలు వీడి ఈ అరుదైన సంఘటనలు అందరూ వీక్షించి శాస్త్రీయ స్పృహను పెంపొందించే బాధ్యత మనపై ఉందని జెవివి అధ్యక్షులు సంతోష్ బేదోడ్కర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు దీప్తి, గంగన్న, శ్రీధర్‌బాబు, శ్రీనివాస్, సంజీవ్‌రెడ్డి, ఊషన్న, దిలీప్, సంజీవ్‌కుమార్, పాల్గొన్నారు.



# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ రూరల్ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో కలాంగుణం ఎడ్యుకేషన్ యూత్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్స వాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా అబుల్ కలాం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి మహేష్‌రెడ్డి, సొసైటి జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల సంఘం నేత జాపా లక్ష్మారెడ్డి సంస్మరణ సభ

గోదావరిఖని, ప్రభాతవార్త.



పౌర హక్కుల సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు జాపా లక్ష్మారెడ్డి సంస్మరణ సభను గోదావరిఖనిలోని స్నేహ సాహితి గ్రంథాలయంలో సోమవారం రాత్రి నిర్వహించారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి లక్ష్మారెడ్డికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ రావు, మాదన కుమారస్వామి, శ్రీపతి రాజగోపాల్, పుల్ల సుచరిత, బొడ్డుపల్లి రవి, బండారి రాయలింగు, బుద్దెం సత్యం, జాడి పోచం, అయిందాల సారయ్య, ప్రసాద్, ఐ.క్రిష్ణ, బాలసాని రాజయ్య, కె.రాములు, ఏలేశ్వరం వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## నిర్మల్ వార్త

# నూతన పెన్షన్‌లు పంపిణి చేసిన ఎంపీపీ, జడ్పిటిసి

లక్ష్మణచందా, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని లక్ష్మణచందా గ్రామ పంచాయతీలో నూతనంగా వచ్చిన పెన్షన్‌లను మంగళవారం పంపిణి చేశారు. వృద్యాప్య పెన్షన్లు 108, వికలాంగుల పెన్షన్లు 19 ఇవ్వడం జరిగిందని ఎంపీపీ అడ్వల పద్మ రమేష్, జడ్పిటిసి ఓస రాజేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్యం రెండ్డి, ఎంపీడీఓ శేఖర్, కోఆప్షన్ సభ్యులు సిరాజ్, గ్రామ కార్యదర్శి విక్రం రాజు, వార్డు మెంబర్ లక్కల రవి, గ్రామ పంచాయతీ సిబ్బంది అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకోటలో ఘనంగా కార్తీక దీపోత్సవం

నిర్మల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని దేవరకోట శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రోజు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కార్తీక దీపోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి హాజరై భక్తులతో కలిసి కార్తీక దీపాన్ని వెలిగించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై 1116 గోమయ ప్రతిమలతో కార్తీక దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. అంతకుముందు మంత్రి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారకు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఆ పరమశివుని ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన కోటి దీపోత్స వ కార్యక్రమానికి హాజరైనట్లు మంత్రి తెలిపారు. వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమాన్ని తిలకించినట్లు మంత్రి తెలిపారు. గోమయ దీపాలను ఉచితంగా పంపిణీ చేసిన ప్రవీణ్‌శర్మను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ లింగంపల్లి లక్ష్మినారాయణ, డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి శిబిరానికి స్పందన

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టి స్పెషాలిటి ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మి -చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపకులు, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బీజేపి అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి స్పందన వచ్చింది. కంటి శిబిరంలో 28 మంది హాజరు కాగా వారిలో 12 మందికి శస్త్రచికిత్స లు అవసరమని లయన్ డాక్టర్ కొత్తపలిన శ్రీనిఆస్ తెలిపారు కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులు అధైర్య పడవద్దని లయన్స్‌క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేపిస్తామని తెలిపారు. ఈ ఉచిత కంటి శిబిరం ప్రతీ మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎరుకల ఆత్మగౌరవాన్ని కాపాడాలి

**ఎకలవ్య విగ్రహా ఏర్పాటును రాజకీయం చేయవదు**

మంథని - ప్రభాతవార్త

అంబేడ్కర్ ఆశయాల మేరకు పనిచేస్తున్న ఎరుకల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రదానకార్యదర్శి లోకిని రాజు అన్నారు. మంగళవారం మంథని అంబేడ్కర్ చౌరస్తా నుండి సూరయ్యపల్లి క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేయనున్న ఏకలవ్య విగ్రహం వరకు ఎరుకల సంఘం ఆధ్వర యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఏకలవ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే కొంతమంది గిట్టని వారు అడ్డుకోవటం అన్యాయమన్నారు. అనాడు మహాభారతంలో విలువిద్యలో రాణించిన ఏకలవ్యునిపైన బ్రాహ్మణులు కుట్ర చేసి బొటన వేలును తొలగించిన విషయం అందరికి తెలుసునని ఆయన అన్నారు. అదేవిధంగా నేడు సూరయ్యపల్లి గ్రామశివారులో ఏర్పాటు చేయదల్చిన ఏకలవ్యుని విగ్రహం పైన కూడ కొంతమంది పెత్తందారులు అడ్డుకోవటం ఎంతవరకు సమంజసమన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా, ఉద్యోగ ఉపాధి రంగాల్లో వెనుకబడి పోయిన ఎరుకలు తమ ఆస్తిత్వం కోల్పోయిన పరిస్థితులు నెలకొన్నాయని తమ సామాజిక వర్గానికి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని తాము ప్రయత్నాలుచేసు ్తంటే కొంతమంది గిట్టని వారు కు ట్రలు చేయటం ఏమిటన్నారు. ఈవిషయంలో అని రాజకీయ పార్టీలు తమకు సహకరించాలని ఆయన కోరారు. ఎరుకల జాతి మూల పురుషుడు ఎకలవ్యుని విగ్రహం ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని ఏకలవ్యుని విగ్రహం పక్కనే ఇతర మహానీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవచ్చునని ఆయన అన్నారు. దీనికోసం తాము సహకరిస్తామని పేర్కొన్నారు. మంథని మున్సిపల్ పరిధిలో ఎంతోమంది మహానీయుల విగ్రహాలను ఏర్పాటు చేశామని వాటికిలేని అభ్యంతరాలు ఏకలవ్యుని విగ్రహం ఏర్పాటులో ఎందుకు ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జీ, మంథని మున్సిపల్ కౌన్సిలర కుర్రు లింగయ్య, తెలంగాణ ఎరుకల సంఘం అద్యక్షుడు కుబాలి రాములు, లంబాడి హక్కుల పోరాటసమితి అద్యక్షుడు ఆజ్మీర పూల్‌సింగ్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కుమార్, ఎరుకల సంఘం రాష్ట్ర కోశాధికారి రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేట రాజు, విద్యార్థి అద్యక్షుడు విశ్వనాథ్,భూపాలపల్లి జిల్లా అక్షుడు కేతిరి రాజు, మంచిర్యాల జిల్లా అధ ్యక్షుడు మల్లయ్య, క్రాంతికుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఘనంగా రెవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

పిసిసి అద్యక్షులు రెవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఎన్‌టిఆర్ చౌరస్తాలో కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించగా నియోజక వర్గ ఇంచార్జీ మేడపల్లి సత్యం, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు రెవంత్‌రెడ్డి అదిరోహించాలని కాంక్షించారు ఈకార్యక్రమంలో పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, నాయకులు పురం రాజేశం, ముద్దసాని రంగన్న, పెరుమండ్ల గంగయ్య గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కొత్తూరి మహేష్, గోల్లె సంపత్, పెద్ది రాజేందర్, కనుమల్ల రాజశేఖర్, సంబోజి సునిల్, సత్తు శ్రీనివాస్, చిలుక సంజీవ్, మావురం రాములు, మునిగాల రాజేందర్, భీమయ్య, ఈర్ల స్వామి, జక్కుల అనిల్‌కుమార్, బండారి అఖిల్, నిజానపురం చందు, కుకట్ల రాజేశ్, కొలపూరి శ్రీకాంత్, వెల్మ రాజిరెడ్డి, అడ్డగుంట శంకర్, నెల్లి సంతోష్, ఆదిరెడ్డి, జాడి రాజు, బండారి వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తుల కాపాడటంలో అలసత్వం వహించద్దు:చీఫ్ సెక్యూరీటీ

రామగిరి, నవంబర్08, ప్రభాతవార్త



సింగరేణి సంస్థలను కాపాడటంలో అలసత్వం వహించద్దని చీఫ్ సెక్యూరీటీ అధికారి సిహెచ్,శశిధర్ మంగళవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3, ఏపిఎ, ఏరియాలో పర్యటించారు. అనంతరం జీయం టీవి రావును కలిసి సేఫ్టీపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎస్ఎంఈ, ఎంఎస్ఎఫ్, సోర్ట్సు, మొదలగు చెక్ పోస్టులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్థ ఆస్తుల కాపాడటంలో నిత్యం విధుల నిర్వహణలో సెక్యూరీటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వేంట ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణ, జూనియర్ ఇన్స్పక్టర్ శ్రీనివాస్, తదితరులున్నారు.

## చలో డిల్లి కరపత్రం ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త:

చలో డిల్లి కరపత్రాన్ని తెలంగాణ యువజన సంఘం ఇంచార్జీ బడుగు నరేష్ ఆద్వర్యంలో ఆవిష్కరించారు. ఈ నెల 28,29 తేదిలలో డిల్లీలో జంతర్‌మంతర్ వద్ద పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని చలో డిల్లీ చెపట్టినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు కల్లెపల్లి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ తోడేటి డేవిడ్, గ్రామశాఖ అద్యక్షులు శైలేష్, పెద్దెల్లి విష్ణువర్దన్, తదితరులు పాల్గోన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణానికి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు కల్లెం సుజాత సంజీవరెడ్డి దంపతులు విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు వారి కూతురు కల్లెం శ్రీజ అమెరికాలో ఉద్యోగం చేస్తున్నందుకు సరస్వతి అమ్మవారి కటక్షం కలిగిందని గుర్తు చేస్తూ ఆలయ నిర్వహకులకు 50116 రూపాయలువిరాళంగా అందజేశారు. ఈ సందర్బంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ డిసెంబర్ 7,8,9 తేదిలలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని భగవత్‌బందువులు సహకరించాలని కోరారు. 8న 108 హోమ గుండలతో యాగం నిర్వహిస్తున్నామని యాగంలో పాల్గోనే దంపతులు ఆలయ కమిటి నిర్వహకులను సంప్రదించి 3116 రూపాయల టికెట్‌ను పొంది యాగంలో పాల్గోనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, గుర్రం ఆనందరెడ్డి, పుల్యాల లక్ష్మారెడ్డి, మొలుమురి రమేష్, తిప్పర్తిశ్రీనివాస్, కుర్మచలం రత్నాకర్, తదితరులు పాల్గోన్నారు.

**మంథని వార్త**

## పిఏసిఎస్ ఆధ్వర్యంలో నేడు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం జడ్పీ చైర్మన్ పుట్ట మదు ఆద్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సంఘం కార్యాలయంలో జరిగిన పాలకవర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామంలో ఉదయం 10గంటలకు అదేవిధంగా మంథని మార్కెట్ కమిటీ కార్యాలయంలో 11గంటలకు మున్సిపల్ పరిధిలోని గంగాపురి గ్రామంలో 11.30గంటలకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

## దళిత జర్నలిస్టులకు దళితబందు పథకం అమలు చేయాలి

పెద్దపల్లి - ప్రభాతవార్త



పెద ్దపల్లి నియోజకవర్గంలో పనిచేస్తున్న దళిత జర్నలిస్టులకు దళితబందు పథకాన్ని అమలు చేయాలని జర్నలిస్టు నాయకులు మంగళవారం ఎమ్మెల్యే దాసరి మనోహార్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా ప్రెస్‌క్లబ్ నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో 25-30 సంవత్సరాల నుండి జర్నలిస్టు వృత్తిలో ఉండి ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు గురతున్నారని వారు అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారదిగాఉన్న జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలకంగా ఉద్యమించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబందు దళిత జర్నలిస్టులకు వర్తింపచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు జనగామ నిరంజన్, ఆరెల్లి మల్లేశ్, పులిపాక రామకృష్ణ,బందెల రాజశేఖర్, కుమ్మరి ముఖేష్, కల్లెపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యలను రక్షణతో సాధించాలి :డైరెక్టర్

రామగిరి, నవంబర్08, ప్రభాతవార్త



సంస్థ నిర్ధేశించిన లక్ష్యాలను రక్షణతో సాధించాలని డైరెక్టర్ ఆపరేషన్ సావాల్టే చంద్రశేఖర్ మంగళవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3, ఏపిఎ, 10ఎ గనుల ఏరియాలో పర్యటించారు. ఈ సందర్బంగా జీయం కార్యలయంలో ఉత్పత్తి లక్ష్యాలపై జీయం టీవి రావుతో చర్చించారు. అనంతరం ఏరియాలోని ఓపిపి1,2, ఏపిఎలోని ఉత్పత్తి సాధించడంలో భాగంగా భారీ యంత్రాలను వినియోగించుకోవాలన్నారు. అదే విధంగా ఓబి తొలగింపు నిర్ధేశించిన లక్ష్యంను చేరుకునే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓపిపి1,2 ప్రాజేక్టు అధికారులు, వివిధ అధికారులున్నారు

# ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

- లక్ష్యాధికారులుగా తీర్చిదిద్దడానికే సమీకృత మత్స్య అభివృద్ధి పథకం
- రాష్ట్రాన్ని ఫిష్‌హబ్‌గా తీర్చిదిద్దిన ఘనత సిఎం కెసిఆర్‌దే
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**బుగ్గారం,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని వెల్గొండ గ్రామంలో మంగళవారం రోజున బోలి చెరువులో 30 వేల ఉచిత రొయ్య పిల్లలను వదిలిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కులవృత్తులు అంతరించకుండా కాపాడేందుకు సిఎం కెసిఆర్ సబ్సిడీపై అనేక పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.మత్స్యకారులను లక్ష్యాధికారులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమీకృత మత్స్య అభివృద్ధి పథకం చేపట్టింది.గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికి చేపల పెంపకం ద్వారా జీవనోపాధి లభిస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత రాష్ట్రాన్ని ఫిష్ హబ్‌గా తీర్చిదిద్దింది ముఖ్యమంత్రి మన కెసిఆర్ మాత్రమే నని అన్నారు.మత్స్యకారులకు రాయితీపై వాహనాలు, వలలు, తెప్పలు, ఇతర సామాగ్రిని సబ్సిడీపై అందజేస్తున్నామని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపలు రాజమండ్రి,విజయవాడ,విశాఖపట్నంలో మాత్రమే చేపల ఎగుమతులకు ప్రసిద్ధిగా ఉండేది,కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత రాష్ట్రం ఫిష్ హబ్ మారి ఎగుమతి చేసే స్థాయికి చేరుకుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో సొసైటీలను ఏర్పాటు చేసి నూతన భవనాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో సొసైటీల్లో ఉన్న మత్స్యకారులకు చేపలు పట్టు కోవడానికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప, రొయ్య పిల్లలు పంపిణీ కార్యక్రమం ద్వారా ఉత్పత్తితో పాటు వినియోగం పెరిగింది.కానీ తెలంగాణ ప్రభుత్వం అన్నికులాలను కుల వృత్తులను ఆధారపడి బ్రతికేవాళ్లను ఆదుకోవాలనే లక్ష్యంతో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను రూపొందించడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో ముందుకు పోతుందన్నారు.సిఎం కెసిఆర్ చేపట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాల వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చాలా మెరుగైందని అన్నారు.మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ చట్టాల వల్ల రైతులు నష్టపోతున్నారని,వీటిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా రైతుల ఆందోళన చేస్తున్నారని అన్నారు.తెలంగాణలో బిజెపిని రానిస్తే భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాదె తిరుపతి,జెడ్పి చైర్పర్సన్ దావ వసంతసురేష్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్,బుగ్గారం జెడ్పిటిసి బాదినేని రాజేందర్,ధర్మపురి జెడ్పిటిసి బత్తిని అరుణ,యంపిపి చిట్టిబాబు,బుగ్గారం వైస్ ఎంపిపి సుచెందర్,ఎంపిటిసి రేండ్ల లక్ష్మి,మండల కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రెహ్మాన్,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆధునిక సదుపాయాలతో ప్రభుత్వ వైద్య కళాశాల అభివృద్ధి

- జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆధునిక సదుపాయాలతో జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి చేశామని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ దాసరి మమతా రెడ్డితో కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సందర్శించి ప్రజల సౌకర్యార్థం 25 ఫ్యాన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ మాతా, శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం ద్వారా అనేక మంది లబ్ది చేకూరుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. ఇకపై ప్రతి నెల సొంతంగా ప్రభుత్వ ఆసుపత్రికి 10వేల రూపాయలు వైద్య పరీక్షల నిర్వహణకు విరాళం అందిస్తానని, అదేవిధంగా సంపన్నులు ముందుకు వచ్చి విరాళాలు ప్రకటించాలని జడ్పి చైర్మన్ కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధించిన అధికారులు, తదితరులున్నారు.

# సెస్ డైరెక్టర్ బరిలో ఆశావాహులు

మొదటి పేజీ తరువాయి...

కోనరావుపేట మండల సెస్ డైరెక్టర్ బరిలో దిగేందుకు ఆశావాహులు సన్నాహాలు ప్రారంభించారు. డిసెంబర్ 13 నుంచి 15 వరకు నామినేషన్ల స్వీకరణ, డిసెంబర్ 24న ఎన్నికలు నిర్వహించనున్నది. జిల్లాలో సెస్ డైరెక్టర్‌కు మంచి గుర్తింపు ఉండగా, డైరెక్టర్ బరిలో దిగేందుకు ఆశావాహులు సన్నద్ధం అవుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో ఉన్న కుల సంఘాలు, నాయకులతో పాటు ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉండగా, సుమారుగా 5 వేల ఓటర్లు ఉంటారనే ప్రాథమికంగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఓటర్ల జాబితను తయారు చేసేందుకు సెస్ అధికారులు తనమునకలు అవుతున్నారు. గ్రామాల్లో వ్యవసాయబావి మీటరు, ఇంటి మీటరు కల్గిన యాజమానుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఓటరు జాబితా తయారు చేస్తున్నారు. దీంతో ఈ సారి ఎలాగైనా సెస్ డైరెక్టర్‌గా పోటీలో నిలిచి గెలవాలనే పలువురు ఆశావాహులు భావిస్తున్నారు. గతంలో సెస్ డైరెక్టర్‌గా పోటీ చేసి గెలిచిన అధికార పార్టీ నాయకుడు దేవరకొండ తిరుపతికి పదవి కాలం ముగిసినప్పటికి, ప్రభుత్వం తిరిగి మరో యేడాది నామినేటేడ్ పదవి కొనసాగించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నామినేటేడ్ పదవుల పై స్టే విధించి, ఎన్నికలు నిర్వహించాలని పలువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో వీరి నామినేటేడ్ పదవి పోయింది. అయితే తిరిగి మళ్ళీ సెస్ డైరెక్టర్ బరిలో అధికార పార్టీ తరుపున టిక్కెట్‌ను తిరుపతి ఆశిస్తున్నట్లు తెలిసింది. అదేవిధంగా వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ పల్లం సత్తయ్య సైతం సెస్ డైరెక్టర్ టిక్కెట్‌ను ఆశిస్తున్నట్లు సమాచారం.గతంలో సెస్ చైర్మన్‌గా చేసిన నిజామాబాద్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి జగన్‌రెడ్డి సైతం పోటీలో నిలువనున్నాడు. నాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోపాడి సురేందర్‌రావు, నిమ్మపల్లి గ్రామానికి చెందిన బండ సత్తయ్య, ధర్మారం గ్రామానికి చెందిన గున్నాల లక్ష్మణ్‌లు సెస్ డైరెక్టర్ ఎన్నికల బరిలో తమ బలాన్ని నిరుపించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరైతే ఇప్పటికే గ్రామాల్లో తాను డైరెక్టర్ బరిలో నిలుస్తున్నట్లు, తమకు మద్దతు తెలిపాలని, ఆయా కుల సంఘాలతో సమావేశాన్ని నిర్వహించి, మాట తీసుకుంటున్నట్లు సమాచారం. ఏది ఏమైనా మరో ఎన్నికల సందండి మండలంలో ప్రారంభం కానున్నది.

# ఫీల్డ్ అసిస్టెంట్ దారుణ హత్య

- హత్య చేసి మృతదేహాన్ని పూడ్చివేసిన దంపతులు
- పోలీసులు ఎదుట లొంగిపోయిన హంతకులు



**సైదాపూర్, ప్రభాతవార్త:** పని ఉందని తీసుకెళ్ళిన భార్యభర్తలు దారుణంగా హత్య చేసి పూడ్చి పెట్టిన ఘటన సైదాపూర్ మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన మేదరి శ్రీనివాస్ (29) ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పని చేస్తున్నాడు. ఈ నెల 5న అదే గ్రామానికి చెందిన గొరవేణి జయంత్, అతని భార్య శారద, మరో ముగ్గురు వ్యక్తులు కలిసి గ్రామ శివారులోని మంగళతొట్టి వద్ద తమ వరి ధాన్యాన్ని సంచుల్లో నింపేందుకు సహాయం చేయాలని చెప్పి వ్యవసాయ బావి వద్దకు తీసుకెళ్ళారు. అక్కడే శ్రీనివాస్‌ను దారుణంగా హత్య చేసి సమీపంలో గొయ్యి తవ్వి పాతిపెట్టారు. రెండు రోజులుగా శ్రీనివాస్ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల వద్ద విచారించిన ఫలితం లేకపోవడంతో మృతుడి తమ్ముడు శ్రీధర్ ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు క్రమంలో జయంత్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. దీంతో శ్రీనివాస్ హత్య విషయం వెలుగులోకి వచ్చింది. నిందితులు మృతదేహాన్ని పాతి పెట్టిన స్థలాన్ని చూపించటంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. శ్రీనివాస్ హత్య గల కారణాలు తెలియరాలేదు.

## సింగరేణి ఆర్జీ 1ను సందర్శించిన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాను సంస్థ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శేఖర్ మంగళవారం సందర్శించి పలు సెక్యూరిటీ విషయాలపై చర్చించారు. విటిఎస్, చెక్ పోస్టులు, జిడికె ఓసిపి 5, జిడికె 2వ ఇంక్లయిన్ జంక్షన్ పాయింట్ చెక్ పోస్ట్, సిహెచ్‌పిలు తిరిగి అక్కడ సెక్యూరిటీ సంబంధిత విషయాలను ఆయన పరిశీలించారు. సింగరేణి బొగ్గు, స్క్రాప్, విలువైన యంత్రాలను కాపాడాలని సూచించారు. సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ ఇక్కడ చురుగ్గా పని చేస్తుందని అభినందించారు. ఆయన వెంట సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, సీనియర్ ఇన్స్పెక్టర్‌రాంరెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ ఎంఎస్ఎన్ రెడ్డి, జమాధార్ బి.ఓదెలు తదితరులున్నారు.

## హరిపురంలో 33 రైల్వే గేట్ వద్ద కొత్తగా ఆర్ఓబి నిర్మించాలి : ఎమ్మెల్యే దాసరి



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం హరిపురం గ్రామంలోని 33 గేటు వద్ద జరుగుతున్నటువంటి రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ పనులు నాణ్యత లేనందువలన సేఫ్టీ వాల్ కూలిపోవడంతో పనులు నిలిపివేయడంతో హరిపురం గ్రామ సర్పంచ్ గుండేటి మధు యాదవ్ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డికి తెలుపడంతో అలాగే గ్రామానికి సంబంధించిన రోడ్డు ఏదైతే ఉందో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నామమాత్రంగా పోసిన తాత్కాలిక రోడ్డుమొత్తం వర్షానికి కొట్టుకుపోవడంతో రైతులు, గొర్ల కాపర్లు, ఓదెల గ్రామానికి వెళ్ళే ప్రజలు పూర్తిగా వెళ్ళలేని స్థితిలో రోడ్డు ఉందని ఎమ్మెల్యేకు తెలుపడంతో మంగళవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హరిపురం గ్రామంలోని 33 గేటు వద్దకు వచ్చి రైల్వే అధికారి ఎస్ఎస్ఈ గుప్తాతో చర్చించి ఇక్కడ రైల్వే అండర్ బ్రిడ్జిలో నీటిని తీసివేయడం ఇబ్బందికరంగా ఉండడం వలన కొత్తగా ఇక్కడ రైల్వే పై ఓవర్ బ్రిడ్జి మంజూరు చేసి నిర్మించడం తప్ప వేరే మార్గం లేదని అధికారులను ఆదేశించారు. అలాగే తక్షణమే గ్రామానికి రోడ్డు పోయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, సర్పంచ్ గుండేటి మధు, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు మారబోయిన సాయిలు, లక్ష్మయ్య, కాసారపు ఐలయ్య, రవీందర్, మాకోటి ఓదెలు, డాక్టర్ బిక్షపతి, రవి, మహేందర్, బేరం రాజయ్య, గుండేటి మహేందర్, రాజు, ఎల్లయ్య, కొమురయ్య, మల్లయ్య, మహేష్, శివ శంకర్, ప్రవీణ్, గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ నామకరణం చేయాలని కోరుతూ ఈ నెల 28, 29 తేదీలలో చేపట్టే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ ప్రజా సంఘాల జెఎసి నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఛలో ఢిల్లీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి మాట్లాడుతూ భారత రాజ్యాంగ రక్షణ మహాధర్నాకు వేలాది తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మంథని లక్ష్మణ్, జెఎసి జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్, ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, బత్తుల శంకర్, బుచ్చిలింగం, దేవి భారతి, లక్ష్మి, మాధవి, కుమ్మరి అంజయ్య, పొన్నం సత్తయ్య గౌడ్, నర్సింగ్, ఆశా కుమార్, శోభ, మల్యాల శారద, ఎండి.రెహన తదితరులున్నారు.

